VISALAANDHRA Phone No. 3301 ★ దయం ★★ Regd No H. 203

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

విశాలాంధ్ర

7032220

సంపుటి 20 సంచిక 38 | విజయవాడ 16-5-1970 శనివారం | 6 పేజీలు 12 పై.

"ప్రేమ సమాజం"

అహమ్మదాబాదు, మే 16

సురాబాద్‌లోని ఒక ఆదివాసి గ్రామంలో కలిసి మెలిసి నివసించే స్త్రీ, పురుషులు అంటలు తమ వివాహాలు ఆచరించడంలో ఏ మాత్రం ఆలస్యం చెయ్యరు. వారు తమ పిల్లల, మనుమల సమక్షంలో తమ వివాహాలు చేసుకుంటారు.

సబర్‌కాంతా జిల్లా, ఆ భాపూర్ గ్రామంలో స్త్రీ పురుషులు ఎవరినైనా తీసుకుపోవడం, కలిసి జీవించటం, విడాకులు యివ్వడం తప్పుకాదు.

రాష్ట్ర ప్రభుత్వంచే పుగాకు పరిశ్రమకు వేజ్‌బోర్డు

శ్రీ మెహర్ అధ్యక్షతన ఐదుగురు సభ్యులతో ఏర్పాటు

హైదరాబాద్, మే 15

బోనసు కమిషన్ మాజీఅధ్యక్షులు శ్రీ యం. ఆర్. మెహర్ అధ్యక్షతన రాష్ట్రంలోని పుగాకుపరిశ్రమకు వేజ్ బోర్డును ఏర్పాటుచేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడొక ప్రకటనచేసింది

ఈ కమిటీ మొదటి సమావేశం నుంచి ఉత్పత్తులనుబట్టి చెల్లింపులు అనే విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలనికూడ కోరింది.

సీజన్ కార్మికులకు పని లేని కాలంలో భత్యం చెల్లింపు, గ్రాట్యుటీ పథకాన్ని రూపొందించే సమస్యను పరిశీలించి సూత్రాలను రూపొందించాలని కూడ బోర్డును కోరారు.

బోర్డు మొదటి సమావేశం రోజు నుంచి నివేదికను సమర్పించే తేదీవరకు బోర్డు అధ్యక్షులు శ్రీ మెహర్‌కు రు. 2 వేలను గౌరవార్థంగా ప్రభుత్వం చెల్లిస్తుంది

ఆయన తన కార్యక్రమాలను బొంబాయి నుంచి నిర్వహించడానికి ప్రభుత్వం అనుమతించింది. వేజ్‌బోర్డు సమావేశాల సందర్భంగా ఆయన బొంబాయినుంచి హైదరాబాదుకు చేసే ప్రయాణాలకు టి. ఎ. డి. ఎలను చెల్లిస్తారు

అనధికార సభ్యుల టి.ఎ డి.ఎ.ల విషయంలో బోర్డును మొదటి తరగతి కమిటీగా పరిగణిస్తారు. అనధికార సభ్యుల టి ఎ. బిల్లుల విషయంలో లేబరు కమిషనర్ తుది అధికారం అధికారిగా వుంటారు

బోర్డు కేంద్ర కార్యాలయం హైదరాబాదులో వుంటుంది.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే, 15

విజయవాడలో ఈ రోజు మధ్యాహ్నం 3-30 గంటలకు రికార్డయిన అత్యధిక ఉష్ణోగ్రత 114.0° ఫారన్ హీట్ వుంది.

రాజధానిలో అమెరికా కేంద్రం మూసివేత నేడే

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు మే 15

రాష్ట్ర రాజధానిలోని అమెరికా సాంస్కృతిక కేంద్రం గ్రంథాలయం రేపు (16 వ తేదీ) సాయంత్రం 6 30 నుండి మూత పడతాయి.

ఈ సాంస్కృతిక కేంద్రం మూసివేతకు మే 18 వరకు కేంద్ర ప్రభుత్వం కాలపరిమితి ఇచ్చి ఉన్నప్పటికి ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ఈ సాంస్కృతిక కేంద్రాలను వారాంతపెలవ శనివారంనాడే మూసివేయాలనిచెప్పింది.

ఈ మూతవల్ల ఈ కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎనుగురికి నిరుద్యోగం సంప్రాప్తమౌతున్నది. వారు కంట్రాక్టు పనివారు. వీరంతా ఎక్కువగా వాచ్‌మన్‌లు ఫ్యూన్లు, మెసెంజర్లువంటి పనిచేసేవారు. ఇకపోతే పెర్మనెంట్ ఉద్యోగులు 9 మంది లోను ఒక వ్యక్తి రిటైర్ అవటానికి అంగీకరించాడు. ఒకరు రాజీనామాచేశారు. మూడో వ్యక్తికి ప్రత్యామ్నాయ ఉద్యోగ వసతి చూపడం జరిగిందని ఆ కేంద్రం ప్రతినిధి ఒకరు చెప్పారు. మిగిలిన ఆరుగురిని బొంబాయి ఢిల్లీ, కలకత్తా, మద్రాసులలోని అమెరికా సంస్థలకు బదిలీ చేయవచ్చు. వారంతా యీ కేంద్రంలో చాలాసమ్మతంగా పాలాకాలం నుండి పనిచేస్తున్నవారు

ఆ కేంద్రంలోని పుస్తకాలను నల్లగుణం లోని అలాటి ఇతర సంస్థలకు విరాళంగా యివ్వటంగాని, లేక అవుపుస్తకాలు 'అవసరమైన, ఇతర దేశాలకు బదిలీచేయటంగాని చేయాల్సిందని ఢిల్లీలోని అమెరికా రాయబారి చెప్పినట్టుగా తెలుస్తున్నది. అయితే పుస్తకాల విషయమైగాని, ఇతర సామగ్రి విషయమైగాని స్థానిక కేంద్రం అధికారులకు ఢిల్లీ నుండి ఎలాటి ఉత్తర్వులు అందలేదు

తాపోపశమనం

గిరి ఎన్నిక సక్రమమేనని సుప్రీంకోర్టు తీర్పు — వార్త

—నేషనల్ హెరాల్డు పత్రిక సౌజన్యంతో

పిఠాపురంలో పొగారఅగ్నిప్రమాదం

---ఏడుగురి మృతి

కాకినాడ, మే 15

పిఠాపురంలో నిన్న జరిగిన అగ్ని ప్రమాదంలో 7 గురు మరణించారు.

ఈ అగ్నిప్రమాదంలో 200 ఇళ్ళు దగ్ధమయ్యాయని అధికారులు తెల్పుతున్నారు.

అగ్నిప్రమాదం ఏ విధంగా సంభవించింది తెలియలేదు.

మరణించిన వ్యక్తుల కుటుంబాలకు రు. 500 చొప్పున తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు శ్రీ యస్. మాలకొండయ్య మంజూరు చేశారు.

ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకొనడాన్ని ప్రయత్నించిన సందర్భంగా యీ అగ్ని ప్రమాదం సంభవించింది

పంచాయితీ ఎన్నికల బహిష్కరణకు నక్సలైట్ల ప్రచారం

వరంగల్, మే 15

ఆంధ్రప్రదేశ్ అంతటా పంచాయితీ ఎన్నికల నిర్వహణకు పెద్ద యెత్తున సన్నాహాలు జరుగుతూండగా, వరంగల్‌జిల్లాలో నక్సలైట్లు పంచాయితీ ఎన్నికల బహిష్కరణ ఉద్యమాన్ని ప్రారంభించారు.

పంచాయితీ ఎన్నికలలో వోటు చేసి నట్లయితే, తీవ్ర పరిణామాలు సంభవిస్తాయని అనేక గ్రామాలలో ప్రజలను నక్సలైట్లు బెదిరించినట్లు శ్రీ సంతోష్‌కుమార్ వర్తి ఎం.ఎల్.ఎ. (కాంగ్రెస్) తెలియ జేశారు.

నక్సలైట్ల బెదిరింపును పురస్కరించుకుని, కొన్ని గ్రామాలలో తమ నామినేషన్లను దాఖలు చేయడానికి వెనుకాడు తున్నారు.

వచ్చే డిసెంబరు వరకు పంచాయితీ ఎన్నికలను వాయిదా వెయ్యవలసిందిగా కోరుతూ శ్రీ కుమార్ వర్తి నేడు ప్రభుత్వానికి మెమొరాండం సమర్పించారు,

పంచాయితీ ఎన్నికలలో పాల్గొంటే తీవ్ర పరిణామాలు సంభవిస్తాయని నక్సలైట్లు చేస్తున్న ప్రచారాన్ని పోలీసు వర్గాలు కూడా ధృవపరచాయి.

నామినేషన్లు దాఖలు చేయడానికి మే 22 వ తేదీతో గడువుఅయిరు. ఎన్నికలు జూన్ 7 వ తేదీనుండి జూన్ 21 వ తేదీ వరకు వరంగల్ జిల్లాలో ఎన్నికలు జరుగుతాయి.

ముగ్గురు నక్సలైట్ల అరెస్టు

నెల్లూరు జిల్లాలో

నెల్లూరు, మే 1

నెల్లూరు జిల్లా కోవూరు తాలూకాకు చెందిన ప్రముఖ నక్సలైట్ నాయకుడు శ్రీ వింతా రమణారెడ్డిని మరి యిదరు నక్సలైట్లను గత సోమవారంనాడు రాపూరు సమీపంలో పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

వారు ముగ్గురూ రాపూర్‌లో పోలీసు లాకప్‌లో పెట్టినట్లు కూడా తెలుస్తున్నది

వారిని అరెస్టు చేయటానికి ముందు రోజున రాపూరు సమీపంలో మద్దుపల్లి గ్రామంలో నక్సలైట్ల దాడి జరిగింది. గ్రామంలోని పెద్ద భూస్వామి శ్రీ నెల్లూరు వెంకటరెడ్డి సాయంత్రం 6 గంటల ప్రాంతంలో హత్యచేయబడాడు. ఆ దాడిలో పాల్గొన్న ముగ్గురు నక్సలైట్లు పాల్గొన్నారని హత్య అనంతరం వారు ముగ్గురూ పారిపోయారని, చెప్పబడుతున్నది. పోలీసులు తేనును స్వాధీనం చేస్తున్నారు.

కొత్త రాజ్యాంగ నిర్ణాయక సభ ప్రతిపాదన

న్యూఢిల్లీ, మే 16

వచ్చే సార్వత్రికఎన్నికలలోగా ఒక కొత్త రాజ్యాంగం నిర్ణయ సభను ఏర్పరచాలనే డిమాండ్ నేడు రాజ్యసభలో చాలా తక్కువ మంది ఆనగా ఒక్క సభ్యుడు మాత్రం బలపర్చారు.

ఈ విషయానికి సంబంధించి వచ్చిన ఒక ప్రైవేటు సభ్యుని తీర్మానంపై తర్క సందర్భంగా తీర్మానాన్ని ప్రతిపాదించిన సింధి కేటు సభ్యుడు శ్రీ ముని స్వామివి, ఎస్ ఎస్. పి. సభ్యుడు శ్రీ మురహరి మాత్రం బలపర్చారు.

జనసంఘ్ ఇంద్రా కాంగ్రెస్, కాంగ్రెస్‌ల సభ్యులంతా ఎకగ్రీవంగా వ్యతిరేకించారు.

తర్కలో మంత్రి శ్రీ ఎ. గోవిందమీనన్ జోక్యం కల్పించుకుంటూ కొత్త రాజ్యాంగ నిర్ణాయక సభను ఏర్పరచాలన్న డిమాండ్‌ను తోసిపుచ్చారు తర్క అనంతరం ఆ ప్రతిపాదకుడు తన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు

"స్థిరమైన ప్రభుత్వమూ రాజ్యాంగం వుండగా తిరిగి రాజ్యాంగ నిర్ణాయక సభను ఏర్పరచాలని కోరడం అర్థంలేనిది ఎవరో నిస్సారాన్ని ఆవిష్కరించాలని అనటంలాటిదే ఇదీని అని శ్రీ మీనన్ అన్నారు.

దేశ సమైక్యత సార్వభౌమాధికారం, ఐక్యత, తటస్థతలను మరింత ధృఢపరచేందుకుగాను రాజ్యాంగంలో కొన్ని అర్టికల్స్‌లో, కొన్ని సవరణలు చేసేందుకు కొత్తగా రాజ్యాంగ నిర్ణాయక సభను ఏర్పరచాలని ఒకతీర్మానంలో సింధి కేటుసభ్యుడు కోరారు.

వడగాడ్పులకు బీహార్, యు.పిలలో 124 మంది మృతి

న్యూఢిల్లీ, మే 14

గత మూడు నాలుగు రోజుల వడగాల్పులవల్ల బీహారులో 82 మంది, ఉత్తరప్రదేశ్‌లో 42 మంది మరణించినట్లు ఆ రాష్ట్రాలనుండి అందిన సమాచారం తెలిపింది.

బీహారులో గత 50 ఏళ్ళలో ఎన్నడూ యింత ఉధృతంగా వడగాడ్పులు ఎరగమని వృద్ధులు చెబుతున్నారు.

వాతావరణశాఖ సూచన ప్రకారం ఇంకా ఈ వడగాడ్పులు మరికొన్ని రోజు లుంటాయని తెలుస్తున్నది

బీహార్‌లో, గయలో 23 మాంఘీర్ 20, హజారిబాగ్ 17, మోక్‌నే 9, దేవఘర్ 6, పాట్నా 4 పలమాన్ 2, మొత్తం 82 మంది మరణించారు.

వీరుగాక గ్రామాలలో వడదెబ్బకి ఎంత మంది మరణించింది లెక్క తెలియదు. గయలో నిన్న 119 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంది. పాఠశాలలు మూసివేశారు.

గయలో బావులు ఎండిపోయాయి మరణించినవారు వృద్ధులు, పసిపాపలు, ఎక్కువ మంది ఎండదెబ్బకు మరణించిన ఎళువురు సంఖ్యకు అంతులేదు.

17 రోజులుగా వడగాల్పులవల్ల హజారిబాగ్ జిల్లాలో చాలా మంది ప్రజలు తీవ్ర జ్వరాలతో బాధ పడుతున్నారు.

గయలో ఒక వైద్యుని ఇంట్లో ఒకతల్లి ఒడిలో పసిబిడ్డ మరణించింది సైకిలు మీద వెడుతున్న ఒక యువకుడు మరణించాడు.

ఆర్. టి. సి. బస్సు డ్రైవరు ఒకరు బస్సు నడుపుతూ మరణించారు.

మరొక డ్రయివరు డ్యూటిచేసి ఇంటికి వెడుతూ మరణించాడు.

హజారిబాగ్‌లో చిల్లర వస్తువులు అమ్ముకొనే వ్యాపారి ఒకడు, ఒక బాయకు, ఒక పెండ్లి కుమార్తె మరణించారు, వ్యవసాయ కార్మికులు, తాండలు ఇతర పేదకూలీలు ఎంతోమంది మరణించారు.

ఝాన్సీలో ఆర్గురి మృతి

ఝాన్సీ, మే 15

ఝాన్సీలో నిన్న మరొక మహిళ మరణించటంతో ఇక్కడ వడగాడుపుల వల్ల మరణించినవారి సంఖ్య ఆరుకు పెరిగింది.

మద్రాసులో

మద్రాసులో నేడు 109 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు పెరిగింది. నగరంలో వడగాడ్పులు వీచాయి

వరంగల్‌లో యువకుని మృతి

వరంగల్, మే 15

వరంగల్ పట్టణంలో హనుమకొండలో ఎండదెబ్బకి ఒక యువకుడు మరణించాడు. నిన్న ఆయన మామిడితోట నుండి యింటికి తిరిగి వెడుతుండగా మార్గమధ్యంలో ఈ దుర్ఘటన జరిగింది.

వరంగల్ పట్టణం నిన్నటినుండి వేడి గాడ్పులతో ఉడికిపోతోంది.

చిన్నపరిశ్రమలకు బ్యాంకుల అడ్వాన్సులు పెరుగుదల

హైదరాబాద్, మే 14

చిన్నతరహా పరిశ్రమలకు తేలాయింపబడిన ప్రభుత్వ రంగంలోని బ్యాంకుల అడ్వాన్సులు 1969 జూన్‌లోవున్న రు.251.48 కోట్లనుండి 1970 జూలైలో రు. 324 85 కు పెరిగాయి.

జాతీయం చేయబడిన 14 బ్యాంకులలో అప్పు ఎక్కౌంట్లుగల చిన్నతరహాపరిశ్రమలు 36,391 నుండి 51 960 కి పెరిగాయి.

చిన్నతరహా పరిశ్రమలకు జాతీయం చేయబడిన బ్యాంకుల అడ్వాన్సులు 1969 జూలై నుండి 1970 జనవరి కాలంలో రు. 148 కోట్ల నుండి రు, 186 కోట్లకు పెరిగాయి.

మతోన్మాద శక్తులపై తీవ్ర చర్యలు

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ డిమాండ్

న్యూఢిల్లీ, మే 15

దేశంలో మతోన్మాద శక్తులను వారు రాజకీయంగాను, సామాజికంగాను ఎలాటి హోదాలో వున్నప్పటికీ వారిపై తీవ్ర చర్యలను గైకొనాల్సిందిగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

దేశంలో పెరిగిపోతున్న మతోన్మాద పరిస్థితులవల్ల కాంగ్రెస్ పార్లమెంటరీ సభ్యుల సమావేశం తీవ్ర ఆందోళన వ్యక్తపరచింది.

ఆర్. ఎస్. ఎస్. వంటి మతోన్మాద సంస్థలను నిషేధించాల్సిందిగా శ్రీ రామ్‌నివాసి మీర్దా అనే సభ్యుడు డిమాండ్ చేశారు,

నిన్న లోక్ సభలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఈ విషయమై తీసుకున్న సాహసోపేతమైన విధానాన్ని సభ్యులు అభినందించారు. శ్రీమతి గాంధి నేడు సమావేశానికి హాజరుకాలేదు.

నేటి సమావేశంలో తర్కలోపాల్గొన్న వారంతా, మత దురభిమానాలు, మత విద్వేషాలు పాఠ్యపుస్తకాలు యితరసాహిత్యం ద్వారా విద్యార్థులలోను, యువకులలోను, ప్రత్యక్షంగా వ్యాప్తి చెందుతుందని ఆందోళన ప్రకటించారు.

ఆధునిక కాలానికి తగ్గట్టుగా పాఠ్యపుస్తకాలను తిరిగి రాయించాలని వాటిని స్క్రూటినీ చేయించాలని సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గంటన్నరపాటు ఈ విషయమై సమావేశంలో తర్క జరిగింది.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆయన తర్కను ముగింపుచేస్తూ మతోన్మాద విషకీటకాలను సమర్థవంతంగా అణగదొక్కకపోతే అది దేశ ఐక్యతకు, సమైక్యతకే ప్రమాదకరమని కాంగ్రెసు పార్టీ సభ్యులను హెచ్చరించారు. యువకుల మనసులను కలుషితం గావించేందుకు దుష్టశక్తులు గావిస్తున్న ప్రయత్నాలపట్ల మహారాష్ట్రంలోని యిటీవలి పరిణామాలపట్ల శ్రీ జగ్‌జీవన్‌రామ్ తీవ్ర ఆందోళన, విచారం వ్యక్తపరిచారు.

దేశం అనవసర పరిస్థితులలో వున్నప్పుడు జాతిపితపు వచ్చినప్పుడు ప్రతిసారీ కూడా దేశంలోని అల్పసంఖ్యాక వర్గాలు ఆ పిలుపును అందుకొని బలిపశువన్న విషయం గుర్తుంచుకోవాలని జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

అల్పసంఖ్యాక వర్గాలకు చెందినవారు

(మిగతా 2 వ పేజీలో)

కాంగ్రెసు ఎన్నికల చిహ్నం కేసులో దయాళ్ శర్మ సాక్ష్యం

న్యూఢిల్లీ, మే 15

గత యేడాది నవంబరులో ఢిల్లీలో జరిగిన రిక్విజిషన్ ఏ ఐ సి. సి. సమావేశానికి ఉమ్మడికాంగ్రెసులో 425 మంది ఎ. ఐ. సి. సి సభ్యులు హాజరయ్యారని కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ శంకరదయాళ్ శర్మ నేడు కాంగ్రెస్ ఎన్నికల చిహ్నం వివాదం కేసులో సాక్ష్యమిస్తూ తెలిపారు

కాంగ్రెస్ తరపు న్యాయవాది శ్రీ కె యల్. మిశ్రా అయనను ఎగ్జామిన్ చేసిన సందర్భంగా పై విధంగా అన్నారు,

ఉమ్మడి కాంగ్రెసు అధ్యక్షుడు బెంగుళూరు ఎ ఐ. సి సి. సమావేశంలో మాదిరిగానే రిక్విజిషను సమావేశంలోకూడ వారంద రికీ పూర్తి ఓటింగుహక్కు వున్నదని ఆయన చెప్పారు.

రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి. సమావేశంలో వి హోజరు జిల్లీలను, అసలు తెలిసినవారి, తాను గుర్తించగలిగిన స్థితిలో నున్న వారి సంతకాలను శ్రీ శంకరదయాళ్ శర్మ గుర్తించాడు.

సమావేశానికి హాజరైన ఎ. ఐ. సి. సి సభ్యుల సంతకాలను పేకరించడంలో తాను జాగ్రత్తలు తీసుకున్నానని, సమావేశానికి హాజరైనవారి సంతకాలను చూసి సమావేశానికి హాజరైనవారు ఎంత మందో గ్రహించవలసిందిగా రిక్విజిషన్ సమావేశాన్ని వ్యతిరేకించినవారికి సవాలు విసిరానని ఆయన అన్నారు.

రిక్విజిషన్ సమావేశంలో ఒక తీర్మానం ద్వారా శ్రీ నిజలింగప్పను పార్టీ అధ్యక్షుడనని నుంచి తొలగించడం జరిగిందని, శ్రీ సుబ్రమణ్యం తాత్కాలిక అధ్యక్షులుగా ఎన్నికయ్యారని, కార్యవర్గం ఏర్పడి, వారి సభ్యులు ఎన్నికయ్యారని ఆయన తెలిపారు.

కాంగ్రెసు ఎన్నికల చిహ్నం వివాదాన్ని ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ సేన్ వర్మ పరిశీలిస్తున్నారు.

2 కాంబోడియా దళాల తుడిచివేత

—విముక్తి దళాలచే

కాంపాంగ్‌ఖామ్, మే 15

నాంఫెన్‌లో విముక్తిదళాలతో జరిగిన హోరాహోరీ పోరాటంలో రెండు కాంబోడియా పదాతి దళాలు తుడుచుక పెట్టుకపోయాయని కాంబోడియా ప్రభుత్వ సైనికవర్గాలు భీతిల్లుతున్నాయి

గత 72 గంటలుగా వేయిమందికోడిన యీ రెండు దళాలతో రేడియో సంబంధాలు లేవని. దీనివిబట్టి వీరి భద్రతకు ప్రమాదమేర్పడిందని తెలుస్తున్నదని సైనిక కమాండర్ జనరల్ లాన్‌మోంగ్ తెలిపారు.

వారు మృతిజెందె వుండడానికి ఎక్కువగా అస్కారాలు వున్నాయని ఆయన అన్నారు.

కాంపాంగ్‌ఖామ్ రాష్ట్రంలోని రబ్బరు తోటల సమీపంలో మెకాంగ్ నదికి తూర్పుగా సోంగ్ పట్టణాన్ని ఆదళాలు కావలా కాస్తున్నాయని ఆయన చెప్పారు.

ఈదాడిలో విముక్తిదళాలు పొడుచుండగా విరిబడ్డారని జనరల్ మోంగ్ అన్నారు.

విముక్తిదళాలు 82 మోర్టార్లు బారీ మెషిన్‌గన్‌లతో పురోగమించి ఆపట్టణాన్ని వశంచేసుకున్నాయి.

ఢిల్లీలో నక్సలైట్లపై గట్టి నిఘా

న్యూఢిల్లీ, మే 15

నక్సలైట్ తీవ్రవాదం చర్యలు ఎప్పటికప్పుడు కనిపెట్టబడుతూనే ఉన్నాయని నేడు లోక్ సభలో దేశీయ వ్యవహారాల మంత్రి తెలిపాడు, చట్టబద్ధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయనొక లిఖితపూర్వక సమాధానంలో చెప్పాడు.

అయన శ్రీ కామల్. ఎబోడియా. నీలరామ్ కేసరి తదితరులకు సమాధానమిచ్చారు.

ఢిల్లీ యూనివర్శిటీలో నక్సలైట్ కార్యకలాపాల విషయమై సమాధానాలిస్తూ వారి కార్యకలాపాలపై, గట్టి నిఘా వేయబడిందని అయితే వారు బాలాపరరు ఢిల్లీ యూనివర్శిటీ ఆవరణలోని గోడలపై నినాదాలు వ్రాసే కార్యక్రమానికే పరిమితమయ్యారని శ్రీ జక్కా అన్నారు. చట్టబద్ధమైన చర్యలు తీసుకునేందుకు యూనివర్శిటీ అధికారులు వీరిపై తగిన నిఘా వేశారని చెప్పారు.

భూమిపై పేదలకు యాజమాన్య హక్కులకై జూలైలో ప్రజా పోరాటం

ప్రారంభమవుతుందని ఢిల్లీ ప్రెస్ క్లబ్‌లో శ్రీ డాంగే వెల్లడి

న్యూఢిల్లీ, మే 15

భూమిలేని పేద రైతాంగానికి, వ్యవసాయ కార్మికులకు భూములపై యాజమాన్యపు హక్కులను సంపాదించడానికి జూలైలో ప్రజా పోరాటాన్ని కమ్యూనిస్టుపార్టీ ప్రారంభిస్తుందని భారతకమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ యస్. ఎ. డాంగే నేడిక్కడ ప్రెస్ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ తెలిపారు.

ఆశ్రమిత భూమిని ఆ భూమి ప్రభు త్వానికి లేదా భూస్వాములకు చెందిన దయినప్పటికి దేశ వ్యాపితంగా పేదరైతాంగం ఆక్రమిస్తుందని ఆయన అన్నారు.

కార్మికవర్గం పేరున పెంపుదలపత్రం, కోనిడీకి గురవుతున్న వర్గాలకు రక్షణగా యువజనుల కార్యాచరణ కూడ జరుగుతాయని ఆయన చెప్పారు.

యువజనులు, బాధలకు గురవుతున్న వర్గాలు చైతన్యపూరితమైన ఉద్యమాలను చేబట్టవి ఎక్కువ ప్రస్తుతపరిస్థితులలో శాంతియుత ఆందోళనలద్వారా లాభాలేమీ వుండవని ఆయన అన్నారు.

స్విస్ రాజధాని బెర్నులో అంతర్జాతీయపోస్టల్ సంఘం భవన నిర్మాణ సందర్భంగా విడుదలైన 20 పైసల తపాలిళ్ళ

అనంతపురంజిల్లా లఘు పరిశ్రమల ప్రచారం

హైదరాబాదు, మే 15

అనంతపురంలో ఈ నెల 20, 21 తేదీలలో జరిగే లఘు పరిశ్రమలపై సదస్సుకు రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ జి. వెంకన్న ప్రారంభోత్సవం జరుపుతారు ఈ సదస్సు జరిగిన అనంతరం జిల్లాలో లఘు పరిశ్రమలు అభివృద్ధికి సమగ్ర స్థాయిని ప్రచారం సర్వహితార్థం.

విశాలాంధ్ర
1970 మే 16 శనివారం

యల్.ఐ.సి;బ్యాంక్ ఉద్యోగుల వేతన పునర్వ్యవస్థీకరణ

'ఎ'తరగతి బ్యాంక్‌లు, జీవితభీమా సంస్థ ఉద్యోగుల వేతన పునర్వ్యవస్థీకరణకు ద్విపక్షఒప్పందాలు కుదరటం యావత్తు శ్రామిక వర్గానికి నూతన ఉత్తేజం. విశ్వాసం కల్గించే ఘటన 1 లక్షా 25 వేల బ్యాంక్ ఉద్యోగులు, 40 వేలమందికి పైగా జీవితభీమా సంస్థ ఉద్యోగులు వీనివల్ల గణనీయమైన ప్రయోజనం పొందుతారు.

బ్యాంక్ ఎకౌంటెంట్లు, ప్యూన్ల జీతాలు రు 25 నుంచి రు. 50, గుమాస్తాల జీతాలు రు. 50 నుంచి 100 పెరగ్గా, మేరకు జీవితభీమాసంస్థ స్వీపర్లు, ప్యూన్లుజీతాలు రు. 44నుంచి 46, సూపరింటెండెంట్ హోదా ఉద్యోగుల జీతాలు రు. 72 నుంచి రు. 100 వరకు పెరుగుతాయి.

బ్యాంక్ మేనేజిమెంటు, యల్. ఐ. సి. యాజమాన్యం కూడా ఉద్యోగులకి యిప్పుడు యిస్తున్న అలవెన్సులు పెంచటానికి సమ్మతించాయి. బ్యాంక్ ఉద్యోగుల జీతాలు క్రమబద్ధం కావటంతోపాటు, డి. ఏ. మూలవేతనంతో కలుస్తుంది. ఒక ప్రాంతానికి, మరో ప్రాంతానికి వేతనాలలోగల తేడా నివారణ అవుతుంది.

ఇరువురి విషయంలోనూ, డి. ఏ. అంచనా వేయటానికి 1960 జీవనవ్యయసూచిని ప్రాతిపదికగా నిర్ణయించారు. ప్రతి నాల్గు పాయింట్లు పెరిగినప్పుడల్లా కరువుభత్యం పెంచటానికి యల్. ఐ సి యాజమాన్యం అంగీకరించింది. ఇంటి అద్దె, మెడికల్ అలవెన్సులు, గ్రాట్యుయిటీ పెంచటానికి ఒప్పుకున్నది.

బ్యాంకు ఉద్యోగుల విషయంలో ద్విపక్ష ఒప్పందం కుదరటం ఇది ప్రథమం కాకపోయినా, యల్. ఐ. సి. ఉద్యోగుల విషయంలో ఇదే ప్రథమం. వీరి వేతన వివాదం 1968 నవంబరు నుంచి పారిశ్రామిక ట్రిబ్యునల్ ముందు నలుగుతున్నది. ఇప్పుడు కుదిరిన ఒప్పందంవల్ల వివాదం యిక ముగియవచ్చు.

పబ్లిక్‌రంగ లక్ష్యాలు, ఆశయాలు ఉద్ఘాటించే ఉపోద్ఘాతంతో, ఉద్యోగులకి, యల్. ఐ. సి. యాజమాన్యానికి ఒప్పందం జరగటం ముదావహం. ఇంతకాలం యీ సంస్థ పేరుకు పబ్లిక్‌రంగం అయినా పని విధానంలోనేమి, ఉద్యోగులపట్ల అవలంబించిన వైఖరిలోనేమి ప్రైవేటు పెట్టుబడిదారుకు తీసిపోలేదు.

మంత్రి శ్రీ ఖాడిల్కర్ చెప్పినట్లు అపార ఆర్థిక వనరులు, సాధన సంపత్తివున్న యల్. ఐ. సి. విధానంలో మార్పుకు ఇది నాంది అయితే అంతకన్న సంతోషం మరొకటిలేదు.

ఎల్ .ఐ. సి. బ్యాంక్ ఉద్యోగులు తమజీతాలు పెంచుకోవటంతో పని అయినట్లు భావించరాదు జాతీయ లక్ష్యాల సాధనకు, ఆర్థిక ప్రగతికి, స్వావలంబనకు పబ్లిక్‌రంగం వెన్నెముక లాంటిదని ప్రజాస్వామిక, ప్రగతిశీల శక్తుల విశ్వాసం.

ఈ సంస్థల నిర్వహణలో యాజమాన్యం పాత్ర ప్రధానమే అయినా, రోజూ వచ్చిపోయే ఖాతాదార్లపట్ల సమరస ధోరణి మర్యాద, మన్నన చూపటం, తద్వారా పబ్లిక్‌రంగ ఔన్నత్యాన్ని ప్రతిష్టను యినుమడింప చేయటం ఉద్యోగులపని. ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా యాజమాన్యం వ్యవహరించకుండా నిఘా వేసి చూడటం ఉద్యోగుల కర్తవ్యం. ఈ కర్తవ్య నిర్వహణలో ఉద్యోగులు విఫలం అయితే తమకంటిని తామే పొడుచుకున్న వారవుతారు. యావత్తు జాతికి తీరని కీడు చేసిన వారవుతారు.

పబ్లిక్‌రంగ సంస్థల విషయంలో ద్విపక్ష వేతన ఒప్పందాలు కుదరగా, తన క్రిందపని చేసే ఉద్యోగుల విషయంలో అలాంటి ఒప్పందం కుదుర్చుకోవటానికి కేంద్ర ప్రభుత్వం యత్నించక పోవటం దురదృష్టకరం. పేకమిషన్‌లు, వేజ్ బోర్డుల నియామకంతో ఉద్యోగుల సహనాన్ని పరీక్షకు పెట్టడం దారుణం.

యల్. ఐ. సి; బ్యాంక్ ఉద్యోగులు, వీరోచిత పోరాటాలు, అకుంఠిత దీక్ష ఐక్యతద్వారానే ఈ విజయాలు సాధించ గల్గారు. వారనుసరించిన పంథా యావత్ శ్రామికవర్గానికి అనుసరణీయం.

ఇండ్ల స్థలాల పట్టాలకై ధర్నా

విజయవాడలో 500 మందిచే

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మే 15

భాస్కరరావుపేటను "మురికివాడల నిర్మూలన పథకం" నుండి తొలగించాలని, భాస్కరరావుపేట, ప్రకాశాంధ్రపురాలనుమురికి పేటల అభివృద్ధి పథకంలో చేర్చి, వెంటనే ఇండ్ల స్థలాలు ఎట్టాలు మంజూరు చేయాలని డిమాండు చేస్తూ, ఆ ప్రాంత ప్రజలు ఈరోజు ఉదయం 11 గంటల నుండి, మున్సిపల్ ఆఫీసు తెరుచుగా ధర్నా జరిపారు.

మంచుపెండలో, పసిగాల్పులు వీస్తున్నా దాదాపు 500 మంది వృద్ధులు, పిల్లలు, స్త్రీలు ధర్నాలో పాల్గొన్నారు. ధర్నా కార్యక్రమం సాయంత్రం 6 గం॥ లకు బహిరంగ సభతో ముగుస్తుంది.

భాస్కరరావుపేటలో గత 50 సంవత్సరాలుగా పేదలు నివాసయోగ్యంగాని ఆ ప్రాంతాన్ని వాకిలు వేసుకొని రెక్కల కష్టంతో బాగుచేసుకొని నివాసాలు ఏర్పరచుకొనడం జరిగింది

అంతకు ముందు భాస్కరరావుపేట ప్రకాశాంధ్రపురం ప్రాంతాలు మురుగునీటితో దుర్గంధపూరితంగా, వర్షాలకు, వరదకు మునిగిపోతూ వుండేవి, పసరి కాలంలో తరుచు అగ్నిప్రమాదాలకుగురై, ఆ ప్రాంత ప్రజలు విపరీత కష్టనష్టాలకు గురికావడం జరుగుతుండేది

ఆ ప్రాంత ప్రజల దౌర్భల్యాలు, అవస్థలు మున్సిపల్‌కౌన్సిల్ అమలుజరిపినపన్ను కాంపన్లను, ఇటీవల కాలంలో విధించిన లైట్లు ఏర్పాటు చేయుడి, మురుగునీరు పోవుటకు ఏర్పాట్లు కూడా చేయుడనుకున్నాయి.

ప్రకాశాంధ్రపురంలో తరచుగా సంభవించుతున్న అగ్నిప్రమాదాలకు భయపడి అగ్నిప్రమాదాలు జరుగకుండా ఫైర్ సర్వీసు కాలంలో ఆగ్నిప్రమాదాలకుగురై, ఆ ప్రాంత ప్రజలు విపరీత కష్టనష్టాలకు గురికావడం జరుగుతుండేది

ఆ ప్రాంత ప్రజల దౌర్భల్యాలు, అవస్థలు మున్సిపల్‌కౌన్సిల్ అమలుజరిపినపన్ను కాంపన్లను, ఇటీవల కాలంలో విధించిన లైట్లు ఏర్పాటు చేయుడి, మురుగునీరు పోవుటకు ఏర్పాట్లు కూడా చేయుడనుకున్నాయి.

ప్రకాశాంధ్రపురంలో తరచుగా సంభవించుతున్న అగ్నిప్రమాదాలకు భయపడి అగ్నిప్రమాదాలు జరుగకుండా ఫైర్ సర్వీసు జేసి పెద్దు మంది మంగుబాబు పెంకుతో ఇండ్లు నిర్మించుకోవడం జరిగింది.

అయితే ఈ నివాస ప్రాంతాల్లోని ఇండ్లను ఎట్టాలు మంజూరు చేయడం జరగలేదు.

భాస్కరరావుపేటను ఎప్పుడో 16 సంవత్సరాల క్రితం 'మురికివాడల నిర్మూలన పథకం' క్రింద చేర్చడం జరిగింది. ఈమధ్య కాలంలో ఈ పేట ఎంతో అభివృద్ధిచెంది స్వరూపమే మారిపోయినా, దానిని ఇంకా మురికిపేటగా నిర్మూలన పథకంలోనే వుంచి అధికారులు వున్న వారి మూర్ఖత్వాన్ని నిరూపించుకొంటున్నారు. ఆ ప్రాంత ప్రజలను మరొక చోటికి మార్చాలనే ప్రయత్నాలు కొనసాగించుతూనే వున్నారు. భాస్కరరావు పేటలో వున్న పేద ప్రజలు ఎక్కువ మంది సమీపనపున్న కృష్ణానదిలో ఇసుక త్రవ్వేపనిలో జీవనం గడుపుతున్నారు. వీరిని దూరప్రాంతాలకు తరలించడాన్ని కోవడం కన్నా, భాస్కరరావు పేటను మురికివాడల నిర్మూలన పథకం నుండి తొలగించి మురికివాడగా అభివృద్ధి పథకంలో చేర్చి అభివృద్ధిపరచడ మొక్కటే మార్గము అవుతుంది భాస్కరరావుపేట, ప్రకాశాంధ్రపురంలోని ఇండ్ల స్థలాలకు పట్టాలను వెంటనే మంజూరు చేయాల్సి వుంది

గతంలో అనేకసార్లు ఆ ప్రాంత ప్రజలు మున్సిపల్ చైర్మన్‌కు, ఇతర అధికారులకు విజ్ఞప్తి పత్రాలు అందజేయడం, ఆందోళన జరపడం జరిగింది. మంత్రి రాజకీయాల్లో మునిగి తేలుతున్న అధికారపక్షం వారి మొండివైఖరికి విరసనగా ఆ ప్రాంత ప్రజలు ఈ రోజు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.

స్త్రీలు, పిల్లలతో సహా ధర్నాలో పాల్గొనడం, ముక్తకంఠంతో ఇండ్లస్థలాలకుపట్టాలు ఇవ్వాలి అనే నినాదాలు చేయడం జరిగింది.

ధర్నా కార్యక్రమాన్ని పట్టణ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ తరుణాని వెంకటకృష్ణం ప్రారంభించారు. శ్రీయుతులు వెల్లంకి సుబ్బారావు, పి. ఆంజనేయులు తదితరులు ధర్నా కార్యక్రమం నిర్వహణలో పాల్గొన్నారు.

ఇరాక్ దేశస్తునిహత్య

బొంబాయిలో మే 14

అలీసైద్ ఫిబ్రవరి 6.7 తారీఖులలో భారతదేశానికి వచ్చారు, అప్పటినుండి ఆయన యిక్కడనే పుంటూ వున్నారు.

హర్దన్, అలీసైద్‌ల మధ్యగల వ్యక్తిగత తగాదాలే ఈ హత్యకు కారణమని పోలీసులు తెలిపారు.

నేటి మధ్యాహ్నం 12 గంటలకు కాస్మొపాలిటన్ కార్యాలయంలో ఈ దుస్సంఘటన జరిగింది

హర్దన్ కొంతకాలం క్రితం రివాల్వర్ లైసెన్సును తిరుకున్నాడు.

విన్నదే ఆయన స్థానిక ఆయుధాల షాపు నుండి 7 తూటాల రివాల్వర్‌ను కొనుగోలు చేశాడు అలీసైద్‌పై 7 తూటాలను పేల్చాడని పోలీసులు తెలిపారు.

మహారాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసింది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణదృష్టిలో తగ్గాలు తీసుకొనవలసిగా హర్దన్ కుటుంబీకులుగా హర్దన్ కుటుంబీకులు వారసులైన పౌరుల్యాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనేరిద్దు చేసింది.

హత్యా విషయాన్ని హర్దన్ స్వయంగా పోలీసులకు తెలియజేశారు పోలీసులు వెంటనే అక్కడికి వచ్చారు. హర్దన్ అన్ని విధాలా తమకు సహకరిస్తున్నారని, ఆయన చాలా ప్రశాంతంగా వున్నారని పోలీసులు తెలియజేశారు.

పోలీసు కమిషనర్ శ్రీ జి పి ప్రధాన నాయకత్వాన పట్టణ పోలీసులు కేసును దర్యాప్తు జరుపుతున్నారు.

అలీసైద్ మృతి దేహాన్ని పోస్టు మార్టానికి పంపారు. పోస్టు మార్టం రేపు జరుగుతుంది

రాజభరణాల రద్దు బిల్లు

కేంద్ర మంత్రివర్గ ఆమోదం

న్యూఢిల్లీ, మే 14

రాజభరణాల రద్దుకు పార్లమెంటులో ప్రతిపాదించడంచిన రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర మంత్రివర్గం నేడు ఆమోదించింది. కాని మాజీ రాజులు వారి వారసులకు మంజూరు చేసిన గుర్తింపును ఉపసంహరించాలన్న నిబంధనను బిల్లునుండి తొలగించారు.

రాజ్యాంగంలోని 291, 362, 366 (22) నిబంధనలను తొలగించటానికి మాత్రమే సవరించబడిన బిల్లు అవకాశం కల్పిస్తుంది. అవాయపున్ను లేకుండా రాజభరణాలను చెల్లించటానికి 291 నిబంధన అవకాశం కల్పిస్తుంది లెఫ్టినెంట్లను ఏదైనా శాసనం చేసేటప్పుడు మాజీరాజులకు యివ్వగల హోదాలకు తగిన గౌరవం యివ్వాలని 362 నిబంధన తెలియచేస్తున్నది. 366 (22) నిబంధన "రాజులు" అన్న పదాన్ని నిర్వచిస్తున్నది.

మాజీ రాజులకు గతంలో యిచ్చిన గుర్తింపును ఉపసంహరించుకోవాలనే విషయాన్ని మంత్రివర్గం పరిశీలించింది.

గుర్తింపును ఉపసంహరించు వలసిన అవసరం లేదని, పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు.

సవరించబడిన బిల్లును మే 18 న పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు

పాత బిల్లును సభ్యులకు పంపవద్దని సమావేశానంతరం లోక్‌సభ సచివాలయాన్ని కోరారు. సవరించబడిన బిల్లును సభ్యులకు పంపడం జరుగుతుంది.

అమెరికా సాంస్కృతిక కేంద్రాల మూసివేత

న్యూఢిల్లీ, మే 15

భారతదేశంలోని 5 అమెరికా సాంస్కృతిక కేంద్రాలను మే 16 నుండి మూసివేయటం జరుగుతుందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది

సాంస్కృతిక కేంద్రాలను మూసివేయవలసిందిగా భారత ప్రభుత్వం మూడునెలల నోటీసు యిచ్చింది. ఈ గడువు మే 18తో ముగుస్తుంది.

కేరళ ప్రభుత్వాన్ని కూలద్రోయుటకు

ఐ. ఎస్. పి. కుట్ర

త్రివేండ్రం, మే 14

అచ్యుతమేనన్ ప్రభుత్వాన్ని సాధ్యమైనంత త్వరగా ఎడగొట్టుటకు మార్క్సిస్టు పార్టీ యస్. యస్. పి తో కలసి ఐ యస్ పి కుట్ర చేస్తున్నదని మాజీ మంత్రి శేషన్ నేడిక్కడ అన్నారు.

విశ్వసనీయ వర్గాల ద్వారా తనకీ సమాచారం అందిందని ఆయన చెప్పారు.

ఐ. యస్. పి. అధ్యక్షుడు ఇటీవల చేసిన ప్రసంగాలు, ఐక్యసంఘటన పరస్పర సమితి కమిటీలో పి. యస్. పి. కి స్థానం యివ్వకూడదని శ్రీ కుమార్ ఐ పి ఆర్ గంగగా చెప్పటం యిందుకు తార్కాణాలని ఆయన చెప్పారు.

చక్కెర ఫ్యాక్టరీలలో ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ, మే 14

1970 - 71 సంవత్సరంలో కొత్తగా ఏర్పాటుచేసిన సహకార మండలి ఫ్యాక్టరీలు ఎనిమిది ఉత్పత్తిని ప్రారంభిస్తాయని నేడు లోక్‌సభలో ఆహార, వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ పి. షిండే వ్రాతపూర్వక సమాధానమిచ్చారు.

వాని వార్షిక ఉత్పాదక శక్తి 1 28 000 టన్నులు వుంటుందని ఆయన తెలిపారు.

ఇందులో మూడు ఫ్యాక్టరీలు మహారాష్ట్రలోనూ, రెండు పైరూలోనూ, గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడులో ఒక్కొక్కటి ఏర్పాటు చేయుడ్డాయని మంత్రి చెప్పారు.

విజయవాడ మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నిక

విజయవాడ, మే 15

విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా, ఈ దిగువవారు నేడు జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

1. శ్రీ ఉప్పలపాటి సత్యనారాయణరావు, 2 శ్రీ గుజ్జారి ఎల్లారావు, 3 శ్రీ బత్యాల అప్పలస్వామి, 4. శ్రీ కనుపురపు కోటేశ్వరరావు, 5. శ్రీ షేక్ మస్తాన్‌సాహెబ్, 6. శ్రీ కొలనెట్టి హనుమయ్య, 7. శ్రీ కాట్రగడ రాజగోపాలరావు

విద్యాశాఖ కమిటీకి చైర్మన్, వైస్‌చైర్మన్ లిద్దరూ సభ్యులుగా వుంటారు

నామినేషన్ పత్రాలకు ఆఖరుగడువు

హైదరాబాద్ మే 14

ఆంధ్రప్రదేశ్ అంతటా మే నెల 22 వ తేదీ గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ పత్రాలను సమర్పించుటకు తుది గడువుగా నిర్ణయించినట్లు నేడు ప్రభుత్వం ప్రకటించింది

పని ప్రాతిపదికపై కార్మికుల తరగతి నిర్ణయం

రాజ్యసభలో శ్రీ సంజీవయ్య ప్రకటన

న్యూఢిల్లీ, మే 15

పరిశ్రమల ప్రాతిపదికపైగాక, పని ప్రాతిపదికపై కార్మికులను ఒకే తరగతి క్రింద ఏర్పరచాలని కేంద్రం భావిస్తున్నదని కార్మిక మంత్రి, శ్రీ డి. సంజీవయ్య నేడు రాజ్యసభలో చెప్పారు.

ఇందుకొరకు పారిశ్రామిక వివాదచట్టాన్ని సవరించటం జరగగలదని ఆయన చెప్పారు. హోస్పిటల్, మెడికల్ పరిశ్రమలను కూడా పారిశ్రామిక వివాద చట్టం క్రిందకు తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన చెప్పారు.

శ్రీ ఎ. పి. చక్రవర్తి, శ్రీ యం. వి కృష్ణం (కమ్యూనిస్టు) అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన విషయాన్ని చెప్పారు.

'కార్మికుడు' అన్న పదానికి అన్ని పరిశ్రమలకు సంబంధించి ఒక నిర్వచనం యివ్వడం జరగగలదన్నారు.

జాతీయ లేదా రాష్ట్ర కమిషన్ నియమించే ట్రిబ్యూనల్స్ తీర్పు దృష్ట్యా హోస్పిటల్, మందుల పరిశ్రమలను కార్మికచట్టం క్రిందకు తేవటం జరుగుతున్నదన్నారు.

కార్మిక వివాద చట్టానికి సవరణలు తెచ్చినప్పుడు, వెంటనే భారత ట్రేడ్ యూనియన్ చట్టాన్ని సవరిస్తామని ఆయన హామీ యిచ్చారు.

శ్రీ చక్రవర్తి అడిగిన ముఖ్య ప్రశ్నకు సమాధానం చెబుతూ బెంగాల్ ప్రభుత్వ కార్మిక చట్టంలోని కొన్ని అంశాలను సవరించాలని కేంద్రం కోరిందన్నారు.

మతోన్మాదులపై తీవ్ర చర్యలు

(1 వ పేజీ తరువాయి)

వేలాదిమంది దేశరక్షణకై ప్రాణాలను త్యాగం చేశారన్నారు

వారికి వ్యతిరేకంగా కొన్ని శక్తులు విష ప్రచారం చేయటం గర్హనీయమని ఆయన అన్నారు.

అల్పసంఖ్యాకవర్గాల అస్తులు, ప్రాణాలు రక్షించే విధి అత్యధిక సంఖ్యాక వర్గాలపై వుంది

గాంధీజీ జీవించివున్న కాలంలో మత ప్రాతిపదికపై రాజకీయ పార్టీని ఏర్పరచే ధైర్యం ఎవరికీ లేకపోయింది. కాని ఇప్పుడు చివరకు లోక్‌సభలో కూడా అలాటి పార్టీలు తమ విశ్వరూపాన్ని ప్రదర్శించుకుంటున్నాయి

భారత లౌకిక రాజ్యాంగం, మత రాహిత్యం కాదు. తన స్వంత మతాన్ని ఆచరించుకొనేందుకు ప్రతివారికి స్వేచ్ఛ మరణ రాజకీయాలకు ప్రాతిపదిక కాకూడదు అని శ్రీ జగజీవన్‌రామ్ చెప్పారు.

అల్పసంఖ్యాకవర్గాల విషయమై కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక బాధ్యతలు వున్నాయని ఆయన చెప్పారు. ఎవరిద్వేషాలు రెచ్చగొట్టే వారందరిపైనా చట్టపరమైన చర్యలు తీసుకొనాలని ఆయన అన్నారు.

ముస్లీంలు, యితర అల్పసంఖ్యాక వర్గాలకు దేశభక్తిని ఏవిధంగా నిరూపించుకోవాలో అవసరంగాని, అల్పసంఖ్యాక వర్గాలు తమ దేశభక్తిని నిరూపించుకోవాల్సిన అవసరం గాని ఏ ఒక్కరికీ లేదని శ్రీ జగజీవన్‌రామ్ చెప్పారు. "అందరూ భారతీయులే. దేశభక్తిమాదంలో వున్నప్పుడు వారు తమ భాధ్యత నిర్వహణలో ఏ నాడూ విఫలులు కాలేదు" అని శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు.

అంతకుముందు చర్చలో పాల్గొనుటకి చెందిన శ్రీ ఆర్. డి. భండారే పాల్గొంటూ మహారాష్ట్రలో శివసేనతో సంబంధాలున్న ఎవరయినాలైనాసరే అరెస్టు ఎంత పెద్ద హోదాలో వున్నాసరే అరెస్టు చేసి రిమాండ్ చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం శివసేన పైపుకు మొగ్గుచూపిందని కొందరు సభ్యులు విమర్శించారు.

అల్పసంఖ్యాక వర్గాలకు విశ్వాసం కల్గించేందుకు పార్లమెంటు సభ్యులు మహారాష్ట్రలోని కల్లోలిత ప్రాంతాలలో పర్యటించాలని శ్రీ రణధీర్‌సింగ్ ప్రతిపాదించారు

మున్సిలంకు తగు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని శ్రీ జోకిమ్ అల్వా కోరారు.

మత సామరస్యం ఏర్పరచేందుకు ఒక కార్యక్రమాన్ని రూపొందించాలని శ్రీ మొహమద్ ఉస్మాన్ ఆరిఫ్ సూచించారు

ఈ చర్చలో పేద ప్రజలే కష్టాలను గురికావటం చాలా విచారకరమైన సంగతి అని శ్రీ స్వామి బ్రహ్మానంద్ అన్నారు.

దక్షిణ రైల్వే

లోకో సిబ్బంది సమ్మె విరమణ

మద్రాసు, మే 15

తాము జరపుతున్న సమ్మెను వెన్వెంటనే విరమిస్తున్నట్లు దక్షిణరైల్వే లోకో సిబ్బంది ప్రతినిధులు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధికి యీరోజు ఉదయం తెలియజేశారు.

సమ్మెను విరమింప వలసిందని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి లోకో సిబ్బందికి విన్నపం చేశారు. సమ్మె విరమించిన పిదప సిబ్బంది కోర్కెల నాధనకై రైల్వే మంత్రితో చర్చలు జరపగలనని ఆయన హామీ యిచ్చారు. దక్షిణ రైల్వే లోకో సిబ్బంది మే 10 నుండి సమ్మె చేస్తున్న విషయం పాఠకులకు విదితమే.

సిబ్బంది తిరిగి డ్యూటీలో చేరనున్నారని లోకోసిబ్బంది కార్యావరణ సమితి అధ్యక్ష కార్యదర్శులు శ్రీ సి వేణుగోపాల్, శ్రీ దేవిడ్‌సన్‌లు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి అభ్యర్థనపై తాము సమ్మె విరమిస్తున్నామని వారు వివరించారు.

1968 సమ్మెలో పాల్గొన్న వారికి తిరిగి ఉద్యోగా లివ్వాలని వీరి సమ్మె చేస్తున్నారు.

ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ పాఠ్యాంశాల అభివృద్ధి విభాగాలు

కేంద్ర ప్రభుత్వ యోచన

హైదరాబాద్, మే 13

ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలో పాఠ్యాంశాల అభివృద్ధికిగాను ఐదారు 50 విభాగాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచించినట్లు రాష్ట్ర సాంకేతిక విద్యా డైరెక్టరు శ్రీ టి. ఆర్. దాస్ తెలియజేశారు

ఒకప్రత్యేక గోష్ఠిలో శ్రీ దాస్ మాట్లాడుతూ ఇక్కడ ఒక ప్రైవేట్ విభాగాన్ని నెలకొల్పే విషయమై రాష్ట్ర సాంకేతిక విద్యా డైరెక్టరేట్‌కు సలహా యివ్వేందుకు జులైలో ఆంధ్రప్రదేశ్‌కు ఒక అమెరికన్ ప్రతినిధి వస్తున్నారన్నారు.

అమెరికా విద్యాధికారి డాక్టర్ ఆవర్ వాషింగ్టన్ జాతీయ సైన్సు సంస్థ నుండి వస్తారు.

రాష్ట్రంలో ఆయన 3 నెలలు వుండేందు కయ్యే ఖర్చులను ఆ సంస్థ భరిస్తుంది.

పాకిస్తాన్‌తో నదుల వివాదంపై ఒప్పందం

పరక్కా, మే 14

తూర్పు ప్రాంత నదుల వివాదం విషయంలో భారత పాకిస్తాన్ల మధ్య ప్రధానమైన అంగీకారంపై ఏదో ఒక ఒప్పందం కుదుర్చుకుంటే కాని, ప్రతిష్ఠంభన స్థితిలో జరిగే సమావేశాలవల్ల ప్రయోజనం వుండదని నేడు రాజ్యసభలో కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ కె యల్. రావు చెప్పారు.

ఉభయ ప్రభుత్వాల కార్యదర్శులస్థాయిలో జరుగుతున్న సమావేశాల వల్ల ఫలితం లేకపోయినప్పుడు, మంత్రుల స్థాయిలో రాజకీయ పరిష్కారాన్ని కనుగొనడానికి ప్రయత్నించడంలేదా అని లోక్‌నాథ్ మిశ్రా అడిగిన ప్రశ్నకు డాక్టర్ రావు సమాధానం చెప్పారు.

మహావీర ఆరోపణకు భగత్ నిరాకరణ

న్యూఢిల్లీ, మే 14

పాలకవర్గ కాంగ్రెసుపార్టీకి డబ్బు వసూలు చేసి పెడుతున్న దృష్ట్యా, ఓక్స్‌టైల్ కమిషనర్ అధికారి ఒక అధికారి, ఆయనపై కొన్ని ఆరోపణలువేగా, ప్రభుత్వం ఆ అధికారిని కావాలనేతోందని చేయబడిన ఆరోపణను విదేశ వాణిజ్య మంత్రి శ్రీ పి. ఆర్, భగత్ నేడు నిరాకరించారు

టెక్స్‌టైల్ కమిషనర్ ఆఫీసులో నైట్ కాపలాదారు శ్రీదర్మదేవ్‌పై ప్రశ్నోత్తరాల సమయంలో డాక్టర్ భాయ్ మహావీర్ యీ ఆరోపణ చేశారు. అతనిపై చేయబడిన ఆరోపణలను కేంద్ర అవినీతినిరోధక శాఖ విచారించేందుకు వీలుగా ఆ అధికారిని ఇక్కడ నుండి బదిలీ చేయడంలేదని అన్నారు.

పార్టీకి డబ్బు వసూలు చెయ్యడానికి ప్రభుత్వం అధికారులకు ఎప్పుడూ అనుమతి యివ్వలేదనీ, ఆ ఉద్యోగి బదిలీ చేయబడ్డాడనీ భగత్ చెప్పారు.

మింగులు భూమి ఆక్రమణ

జైపూర్, మే 14

రాజస్థాన్‌లోని మహారాజులు, గుత్తపెట్టుబడిదారుల మింగులు భూమిని రైతులు స్వంతం ఆక్రమించవలసిన రాష్ట్ర శాసన సభలో కమ్యూనిస్టు సభ్యులు నేడు చెప్పారు.

రాష్ట్ర శాసనసభలో కౌలారీ చట్టంపై చర్చ జరిగింది ప్రతిపక్ష సభ్యులు యీవిషయాలు చెప్పారు వ్యతిరేకించారు.

పైనాన్సు బిల్లుకు ఆమోదం

బెంగుళూరు, మే 14

మే 12 వ తేదీన పార్లమెంటులో ఆమోదించబడిన ఒక బిల్లును, రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి నేడీచట్టం తమ ఆమోదాన్ని తెల్పారు.

అబిల్లు, 1970-71 సంవత్సరపు బడ్జెట్‌లోని అదనపు వన్నులు ప్రతిపాదనలకు సంబంధించినది.

రాష్ట్రపతి ఆమోదముద్రపొందే నిమిత్తం ఈ బిల్లును నేడు ప్రత్యేకంగా బెంగుళూరుకు పంపారు. శ్రీ గిరి ప్రస్తుతం బెంగుళూరులో ఉంటున్నారు.

ఈ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టిన 75 రోజులలోగా రాష్ట్రపతి ఆమోదాన్ని పొందాలి. నేడు గడువు ఆఖరురోజు కాబట్టి ఆ బిల్లును బెంగుళూరుకు పంపవలసి వచ్చింది.

జ్యోతిబాసు వ్యతిరేక హర్తాళ్

డార్జిలింగ్, మే 14

పశ్చిమ బెంగాల్ బంద్‌నందుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు వ్యతిరేకతకు నిరసనగా యీ నెల 16 వ తేదీన డార్జిలింగ్‌లో జిల్లా సబ్‌డివిజనల్‌టౌన్ కాలింపాంగ్‌లో పూర్తి హర్తాళ్ జరపవలసిందిగా గూర్ఖాలీగ్ నాయకులు ప్రజలకు పిలుపు యిచ్చారు.

జ్యోతిబాసు ఆరోజున కాలింపాంగ్‌లో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తారు.

పట్టణంలో ఏ విధమైన దుష్టఘటనలు జరగకుండా పోలీసులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.

కావేరీ జలాల వివాదంపై ఒప్పందం

వీరేంద్రపాటిల్ ఆశాభావం

బెంగుళూరు, మే 14

కావేరీ నదీజలాల వివాదంపై మే 18 వ తేదీన ఒక ఒప్పందం కుదరగలదని, లేకపోతే సమస్యను ట్రిబ్యునల్‌కు నివేదించడం జరుగుతుందని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నేడిక్కడ అన్నారు

మే 16 న యీ సమస్యపై మద్రాసులో ఒక సమావేశం జరుగుతుంది. మైసూరు, తమిళనాడు, కేరళ ముఖ్యమంత్రులు దీనికి హాజరవుతారు.

కేంద్ర నీటి పారుదల మంత్రి శ్రీ కె. యల్. రావు అధ్యక్షత వహిస్తారు.

ఇంతకుముందు చర్చగా విషయం చెప్తూ కొన్ని ప్రతిపాదనలపై మేము విస్తృత మయిన చర్చ జరిపాము. ఆ చర్చల ధోరణి బట్టి, ఈసారి ఏదోఒకటి నిర్ణయంగా జరుగుతుందని నేను ఆసుకుంటున్నాను' అని శ్రీ వీరేంద్రపాటిల్ అన్నారు.

చర్చలు మే 18 వ తేదీనే పూర్తి గావచ్చునీ, అవసరమైతే తాను మరొకరోజు, ఉంటానని ఆయన అన్నారు.

హెచ్చించిన తపాలా రేట్లు

న్యూఢిల్లి, మే 14

పునర్నిర్ణయించబడిన తపాలా, టెలిఫోన్ ఛార్జీలు మే 15 నుండి అమలులోకివస్తాయి.

ఈ కొత్త ఛార్జీల ప్రకారం మనీయార్డరు ఛార్జీమొదట రు 100కు ప్రతి 10రూపాయలకు 20 పైసల వంతున వుంటుంది. దానిపై ప్రతి 20 రూపాయలకు 40 పైసలు వంతున చార్జీవుంటుంది టెలిగ్రాఫ్ మనియార్డర్ల అనుబంధ రుసుం 50 పైసలువుంటుంది

స్వదేశంలో బట్వాడాచేయవలసిన తపాలా సరుకులకు, నేపాల్, పాకిస్తాన్‌లకు ఎంపీ తపాలా సరుకులకు, సింహళానికి సంపీ పార్సిల్స్ మినహా ఇతర తపాలా నామానుపై రిజిస్ట్రేషన్ ఛార్జ 75 నుండి 95 పైసలకు హెచ్చించబడింది

మామూలు ఇన్‌లాండ్ (గ్రీటింగ్ కార్డు గ్రాంలలో వి తొలి 8 మాటలకు వసూలుచేసే చార్జీలు. 1.20 నుండి రు. 1 40 కి పెంచబడింది.

టెలిఫోన్‌పై బుక్ చేసేఇన్‌లాండ్, పాకిస్ టెలిగ్రాంల, ఫోనోగ్రాం రుసుం 20 నుండి 40 పైసలకు పెంచబడింది.

3 మాసాల కాలంలో 750 కి మించి అవసరంగా వాడే లోకల్‌కాల్ రేటు 15 నుండి 20

కేంద్రంలో సుస్థిర ప్రజా ప్రభుత్వ స్థాపనకు కృషి

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి పిలుపు

న్యూఢిల్లీ, మే 14

కేంద్రంలో సుస్థిర ప్రజాప్రభుత్వాన్ని నెలకొల్పడానికి వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు ఐక్యంకావాలని భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి పిలుపు నిచ్చింది.

ఈ ప్రభుత్వంలో అధికార కాంగ్రెస్ లోని ప్రగతికాం. ప్రజాతంత్ర వర్గాలు కూడా వుంటాయని తెలిపింది

కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం ఒక జాతీయాత్మక దళ మాత్రమేనని పేర్కొన్నది

కేంద్రంలో సుస్థిర ప్రజా ప్రభుత్వం - వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల ఐక్యతద్వారానూ, వామపక్షం వైపు నిర్ణయాత్మకమైన మొగ్గు తీసుకు రావడానికి దీర్ఘవ్యాసంగా క్రియాశీల ప్రజా రాజకీయ పోరాటాలద్వారా మాత్రమే - సాధించబడుతుందని జాతీయసమితి తెలిపింది

జాతీయసమితి వారంరోజుల సమావేశంలో ఆమోదించిన పార్టీరాజకీయపంథాలో ఈ విషయం తెలిపింది. సమితి సమావేశం గతరాత్రి యిక్కడ ముగిసింది.

4 పేజీల పత్రాలతోకూడిన రాజకీయ తీర్మానాన్ని నేడిక్కడ పత్రికలవారికి విడుదల చేశారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై జాతీయ సమితి ఆమోదించినతీర్మానంలో యిలావుంది. "కేంద్రంలో అధికారం సమస్య యిప్పటికే తర్వాతియాంశంగావుంది రానున్న కాలంలో ప్రజా ఉద్యమాల ప్రధాన రాజకీయ దిశను ఇది నిర్ణయించనున్నది"

మార్క్సిస్టుపార్టీ విచ్ఛిన్న పైఖరి

మార్క్సిస్టుపార్టీ ఒంటెత్తు, విచ్ఛిన్నకర సంధానఅనుసరిస్తూ, వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యతకు అవరోధంగా నున్నదని సమితి పరిశీలించింది

అటువంటి విచ్ఛిన్నకర సంభాషణ ఏ మేరకుకూడా రాజీ లేదని స్పష్టీకరించింది.

పార్టీ స్వప్రయోజనాలకై మంత్రి పదవులను పూర్తిగా దుర్వినియోగం చేయడం, ఐక్యసంఘటనలోని మిగతా భాగస్వాములపై దాడులు జరపబడుతున్నది మార్క్సిస్టుపార్టీ సంభాషణాని రెండు స్పష్టమైన భాగాలని సమితి విమర్శించింది. తత్ఫలితంగానే పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన, దాని ప్రయత్నం కూలిపోయిందని పేర్కొన్నది.

పశ్చిమ బెంగాల్‌లో మిడిపంట్ మైనారిటీ ప్రభుత్వం ఏర్పాటుకు మార్క్సిస్టుపార్టీ చేసిన పని అవకాశవాద ప్రయత్నాన్ని గట్టిగా విమర్శించింది. వామపక్ష, ప్రజాతంత్ర ఐక్యసంఘటన మౌలిక అవసరాలకు మార్క్సిస్టుల సైద్ధాంతిక, రాజకీయ పంథా పూర్తిగా అనర్హమైనదని బెంగాల్, కేరళ అనుభవాలు విధాపించాయని తెలిపింది.

మార్క్సిస్టుల పంథాపై సైద్ధాంతిక, రాజకీయ పోరాటాన్ని కమ్యూనిస్టుపార్టీ తీవ్రతరం చేస్తుంది. అయితే అది సమయంలో, సమిష్టి కార్యాచరణ సాధ్యమైన చోటల్లా మార్క్సిస్టులతో ఐక్యతను కోరుతుందని జాతీయ సమితి తెలిపింది.

పశ్చిమ బెంగాల్‌లో 14 పార్టీల ఐక్యసంఘటన పునరుద్ధరణకు పార్టీ సముఖత తెలిపింది. శ్రీ అజయ్‌ముఖర్జీ ముఖ్యమంత్రిగా, హోం బోర్డుపోలియోను మార్క్సిస్టుపార్టీకి గాక షరా భాగస్వామ్య పార్టీకి ఇచ్చే ప్రాతిపదికపై ఆ ఐక్యసంఘటన పునరుద్ధరణ జరగాలని భావించింది. ఈ ఎత్తిపొడుపు అనుకూలత తెలిపి ఐక్యసంఘటన పునరుద్ధరణ పరిస్థితులను పృష్ఠించవలసింది మార్క్సిస్టుపార్టియే అని జాతీయ సమితి తెలిపింది

అతివాద, ప్రజాస్వామ్యశక్తుల ఐక్యతను అడ్డుతగిలే విధానాల్ని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకత్వం అవలంబిస్తోందని కమ్యూనిస్టుపార్టి జాతీయసమితి విమర్శించింది. యస్. యస్. పి అనుసరించే కాంగ్రెసేతర విధానం. సిండికేటుతోపాటు పూర్తి అభివృద్ధివిరోధక వర్గాలతో ఒప్పందం చేయడానికే స్థాయికి దిగజారిపోయిందనికూడా తెలియజేసింది.

ప్రజా సోషలిస్టు పార్టీలో వస్తున్న అనుకూల మార్పును సంతృప్తితో గమనిస్తున్నది. బరోడా మహాసభలో అది తీసుకున్న విధానానికి స్వాగతం పలికింది. సి. యస్. పి లో యింకా ఉనికినలాడుతున్న కమ్యూనిస్టు వ్యతిరేక అభిప్రాయాలకు స్వస్తి చెప్పి దేశంలో సోషలిస్టు, అతివాద ఉద్యమంలో తన పాత్రను పూర్తి చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.

నక్సలైట్ల కార్యకలాపాలకు ఆందోళన

నక్సలైట్ల కార్యకలాపాలు యిటీవల పెచ్చరిల్లడంపట్ల కమ్యూనిస్టు పార్టీ తీవ్ర ఆందోళన చెందుతూ రాజకీయ అవగాహన, స్వీయ మానసిక పైఖరి, ఓర్మిలే సందువల్ల వారు యీ కార్యకలాపాలను చేపట్టడం జరిగిందని వ్యక్తం చేసింది. అటువంటి కార్యకలాపాల కారణంగా, నిర్బంధ విధానానికి ఒక అవకాశం కల్పించింది యువకుల విప్లవ శక్తిని నక్సలైట్లు వృథాపరుస్తున్నారు. ఈ సమస్య యొక్క సామాజిక, రాజకీయ మూలంలోకి వెళ్ళి సిద్ధాంత పోరాటాల ద్వారా పరిష్కరించాల్సి వుంది.

ప్రభుత్వానికి సహకారం

ప్రధాని ఇందిరాగాంధీని అభినందించింది దూరదృష్టి గల రాజకీయ నాయకురాలు అని పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో సమితి పేర్కొంది. ప్రభుత్వానికి సహకారం అందించడానికి సిద్ధంగా వున్నామని తెలిపింది. ప్రజాతంత్ర వర్గాలు కూడా పుంటాయని తెలిపింది

కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం ఒక జాతీయాత్మక దళ మాత్రమేనని పేర్కొన్నది

కేంద్రంలో సుస్థిర ప్రజా ప్రభుత్వం - వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల ఐక్యతద్వారానూ, వామపక్షం వైపు నిర్ణయాత్మకమైన మొగ్గు తీసుకు రావడానికి దీర్ఘవ్యాసంగా క్రియాశీల ప్రజా రాజకీయ పోరాటాలద్వారా మాత్రమే - సాధించబడుతుందని జాతీయసమితి తెలిపింది

జాతీయసమితి వారంరోజుల సమావేశంలో ఆమోదించిన పార్టీరాజకీయపంథాలో ఈ విషయం తెలిపింది. సమితి సమావేశం గతరాత్రి యిక్కడ ముగిసింది.

4 పేజీల పత్రాలతోకూడిన రాజకీయ తీర్మానాన్ని నేడిక్కడ పత్రికలవారికి విడుదల చేశారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై జాతీయ సమితి ఆమోదించినతీర్మానంలో యిలావుంది. "కేంద్రంలో అధికారం సమస్య యిప్పటికే తర్వాతియాంశంగావుంది రానున్న కాలంలో ప్రజా ఉద్యమాల ప్రధాన రాజకీయ దిశను ఇది నిర్ణయించనున్నది"

మార్క్సిస్టుపార్టీ విచ్ఛిన్న పైఖరి

మార్క్సిస్టుపార్టీ ఒంటెత్తు, విచ్ఛిన్నకర సంధానఅనుసరిస్తూ, వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యతకు అవరోధంగా నున్నదని సమితి పరిశీలించింది

అటువంటి విచ్ఛిన్నకర సంభాషణ ఏ మేరకుకూడా రాజీ లేదని స్పష్టీకరించింది.

పార్టీ స్వప్రయోజనాలకై మంత్రి పదవులను పూర్తిగా దుర్వినియోగం చేయడం, ఐక్యసంఘటనలోని మిగతా భాగస్వాములపై దాడులు జరపబడుతున్నది మార్క్సిస్టుపార్టి సంభాషణాని రెండు స్పష్టమైన భాగాలని సమితి విమర్శించింది. తత్ఫలితంగానే పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన, దాని ప్రయత్నం కూలిపోయిందని పేర్కొన్నది.

పశ్చిమ బెంగాల్‌లో మిడిపంట్ మైనారిటీ ప్రభుత్వం ఏర్పాటుకు మార్క్సిస్టుపార్టీ చేసిన పని అవకాశవాద ప్రయత్నాన్ని గట్టిగా విమర్శించింది. వామపక్ష, ప్రజాతంత్ర ఐక్యసంఘటన మౌలిక అవసరాలకు మార్క్సిస్టుల సైద్ధాంతిక, రాజకీయ పంథా పూర్తిగా అనర్హమైనదని బెంగాల్, కేరళ అనుభవాలు విధాపించాయని తెలిపింది.

మార్క్సిస్టుల పంథాపై సైద్ధాంతిక, రాజకీయ పోరాటాన్ని కమ్యూనిస్టుపార్టీ తీవ్రతరం చేస్తుంది. అయితే అది సమయంలో, సమిష్టి కార్యాచరణ సాధ్యమైన చోటల్లా మార్క్సిస్టులతో ఐక్యతను కోరుతుందని జాతీయ సమితి తెలిపింది.

పశ్చిమ బెంగాల్‌లో 14 పార్టీల ఐక్యసంఘటన పునరుద్ధరణకు పార్టీ సముఖత తెలిపింది. శ్రీ అజయ్‌ముఖర్జీ ముఖ్యమంత్రిగా, హోం బోర్డుపోలియోను మార్క్సిస్టుపార్టీకి గాక షరా భాగస్వామ్య పార్టీకి ఇచ్చే ప్రాతిపదికపై ఆ ఐక్యసంఘటన పునరుద్ధరణ జరగాలని భావించింది. ఈ ఎత్తిపొడుపు అనుకూలత తెలిపి ఐక్యసంఘటన పునరుద్ధరణ పరిస్థితులను పృష్ఠించవలసింది మార్క్సిస్టుపార్టియే అని జాతీయ సమితి తెలిపింది

అతివాద, ప్రజాస్వామ్యశక్తుల ఐక్యతను అడ్డుతగిలే విధానాల్ని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకత్వం అవలంబిస్తోందని కమ్యూనిస్టుపార్టి జాతీయసమితి విమర్శించింది. యస్. యస్. పి అనుసరించే కాంగ్రెసేతర విధానం. సిండికేటుతోపాటు పూర్తి అభివృద్ధివిరోధక వర్గాలతో ఒప్పందం చేయడానికే స్థాయికి దిగజారిపోయిందనికూడా తెలియజేసింది.

ప్రజా సోషలిస్టు పార్టీలో వస్తున్న అనుకూల మార్పును సంతృప్తితో గమనిస్తున్నది. బరోడా మహాసభలో అది తీసుకున్న విధానానికి స్వాగతం పలికింది. సి. యస్. పి లో యింకా ఉనికినలాడుతున్న కమ్యూనిస్టు వ్యతిరేక అభిప్రాయాలకు స్వస్తి చెప్పి దేశంలో సోషలిస్టు, అతివాద ఉద్యమంలో తన పాత్రను పూర్తి చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.

నక్సలైట్ల కార్యకలాపాలకు ఆందోళన

నక్సలైట్ల కార్యకలాపాలు యిటీవల పెచ్చరిల్లడంపట్ల కమ్యూనిస్టు పార్టీ తీవ్ర ఆందోళన చెందుతూ రాజకీయ అవగాహన, స్వీయ మానసిక పైఖరి, ఓర్మిలే సందువల్ల వారు యీ కార్యకలాపాలను చేపట్టడం జరిగిందని వ్యక్తం చేసింది. అటువంటి కార్యకలాపాల కారణంగా, నిర్బంధ విధానానికి ఒక అవకాశం కల్పించింది యువకుల విప్లవ శక్తిని నక్సలైట్లు వృథాపరుస్తున్నారు. ఈ సమస్య యొక్క సామాజిక, రాజకీయ మూలంలోకి వెళ్ళి సిద్ధాంత పోరాటాల ద్వారా పరిష్కరించాల్సి వుంది.

ప్రభుత్వానికి సహకారం

ప్రధాని ఇందిరాగాంధీని అభినందించింది దూరదృష్టి గల రాజకీయ నాయకురాలు అని పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో సమితి పేర్కొంది. ప్రభుత్వానికి సహకారం అందించడానికి సిద్ధంగా వున్నామని తెలిపింది. ప్రజాతంత్ర వర్గాలు కూడా వుంటాయని తెలిపింది

కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం ఒక జాతీయాత్మక దళ మాత్రమేనని పేర్కొన్నది

కేంద్రంలో సుస్థిర ప్రజా ప్రభుత్వం - వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల ఐక్యతద్వారానూ, వామపక్షం వైపు నిర్ణయాత్మకమైన మొగ్గు తీసుకు రావడానికి దీర్ఘవ్యాసంగా క్రియాశీల ప్రజా రాజకీయ పోరాటాలద్వారా మాత్రమే - సాధించబడుతుందని జాతీయసమితి తెలిపింది

జాతీయసమితి వారంరోజుల సమావేశంలో ఆమోదించిన పార్టీరాజకీయపంథాలో ఈ విషయం తెలిపింది. సమితి సమావేశం గతరాత్రి యిక్కడ ముగిసింది.

4 పేజీల పత్రాలతోకూడిన రాజకీయ తీర్మానాన్ని నేడిక్కడ పత్రికలవారికి విడుదల చేశారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై జాతీయ సమితి ఆమోదించినతీర్మానంలో యిలావుంది. "కేంద్రంలో అధికారం సమస్య యిప్పటికే తర్వాతియాంశంగావుంది రానున్న కాలంలో ప్రజా ఉద్యమాల ప్రధాన రాజకీయ దిశను ఇది నిర్ణయించనున్నది"

అభిప్రాయభేదాలు పరిష్కారం

వి. బెంగాల్ గవర్నరుకు, కార్యదర్శికి మధ్య

న్యూఢిల్లీ, మే 15

పశ్చిమ బెంగాల్ గవర్నరుకు, చీఫ్ సెక్రటరీకి మధ్య ప్రారంభంలో ఏర్పడిన అభిప్రాయ భేదాలన్నీ సంతృప్తికరంగా పరిష్కరించ బడినట్లు చోం కాబ్ స్టేట్ మంత్రి శ్రీ విద్యా చరణ్ శుక్లా నేడు లోక్ సభకో చెప్పారు

అనేక అనుబంధ ప్రశ్నలకు శుక్లా సమాధానం చెబుతూ, చీఫ్ సెక్రటరీ కార్యాలయంలో కొత్త ఉద్యోగిని నియమించడానికి కొంత కాలం పట్టిందని, మంత్రి అంగీకరించారు.

సలహాదారుగా తన డ్యూటీలోనూ, శ్రీ యం. యం. జాసు చీఫ్ సెక్రటరీగా ఏప్రిల్ 22 వ తేదీ వరకు ఉన్నారు. తర్వాత శ్రీ మల్లిక్ వచ్చిన తర్వాత ఆయన రిలీవ్ అయ్యారు.

కొన్ని కష్టాలు ఎదురౌతున్నట్లు గవర్నరు చెప్పారని శ్రీ పరోడియా ప్రశ్నకు శుక్లా సమాధానం చెప్పారు. వాటి తొలగింపుకు కొన్ని నెలలు పట్టిందని కూడా ఆయన అన్నారు.

భారత, సోవియట్ ఒప్పందం

తుంబా కేంద్రంనుంచి రాకెట్ల ప్రయోగానికై

మాస్కో, మే 15

తుంబా రాకెట్ ప్రయోగ కేంద్రం నుండి రాకెట్లు ప్రయోగించే విషయమై భారత-సోవియట్‌ల మధ్య నేడొక ఒప్పందం జరిగింది.

ఈ ఒప్పందం మాస్కోలో నేడు జరిగింది.

ఈ ఒప్పందం క్రింద 1970-71 సంవత్సరంలో 60 నుండి 70 సోవియట్ రాకెట్లను ప్రయోగించడం జరుగుతుంది. ఈ రాకెట్లను వాతావరణాన్ని పరిశీలించడానికి ప్రయోగిస్తారు. ప్రయోగ ఫలితాలను ప్రపంచానికి అందచేస్తారు.

ఈ ప్రయోగాల సందర్భంగా సోవియట్ శాస్త్రజ్ఞులు పాల్గొంటారు. ఇదేవిధంగా సోవియట్ పరిశోధనా కేంద్రాలలో భారత శాస్త్రజ్ఞులు పని చేయడానికి అవకాశాలు కల్పించబడతాయి.

భారత-సోవియట్‌ల మధ్య యీ విధమైన ఒప్పందం కుదరడం యిదే ప్రథమం.

ఫ్రాన్స్-అమెరికాలతో యీ విధమైన ఒప్పందాలు యింతకు పూర్వమే వున్నాయి.

భారతదేశం తరపున అణుశక్తిశాఖ అధిపతి డాక్టర్ విక్రమ్ సారాభాయి ఒప్పందంపై సంతకం చేశారు. సోవియట్ యూనియన్ తరపున సోవియట్ అణుశక్తి అధ్యక్షుడు పిదిరోవ్ సంతకం చేశారు.

గుంటూరులో 17 మంది రిమాండ్

గుంటూరు, మే 13

గుంటూరు కాజీమాన్యంలో ఏప్రిల్ 10 న జరిగిన కాల్పుల వివరాలను మాట్లాడదామని కొందరిని పిలిపించి పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

ఏప్రిల్ 10 న కాల్పుల వివరాలను గూర్చి మాట్లాడాలని అరండల్‌పేట థ్రెయిమ్ బ్రాంచి ఇన్‌స్పెక్టరు కొందరి ఇండ్లకు వార్త పంపారు. బొంగరాలబీడు, సంజీవయ్య నగర్, కాకుమాను తోట, పొట్టి శ్రీరాములు నగర్, కొరిటిపాడు ప్రాంతాలకు చెందిన 41 మందికి యీ వార్త పంపారు. ఈ విషయం తెలుసుకుందామని వచ్చిన 17 మందిని పోలీసులు రిమాండులో వుంచారు.

మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీ యం తులసి రామం వెంకటేశ్వర్లు, మోపురూరి తిరపతయ్య, రామచంద్రయ్య, పి దాల కొండయ్య, పుట్టా బంగారయ్యలు రిమాండులో ఉంచబడినవారిలో వున్నారు.

ఏప్రిల్ 18న కాజీమాన్యం మూసుల ఆక్రమణ సందర్భంగా పోలీసులు ఒకరిని కాల్చిన విషయం పాఠకులకు విదితమే.

రాష్ట్ర కార్మిక మంత్రి వ్యాఖ్య

హైదరాబాద్, మే 14

శాసనసభ బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టబడిన 1970 ఆంధ్రప్రదేశ్ కార్మిక చట్టం జాతీయ లేబర్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగానే వున్నదని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ జి. సంజీవరెడ్డినేడిక్కడ పత్రికలకు వివరించారు.

వివాదాస్పదంగావున్న ఆంధ్రప్రదేశ్ కార్మిక చట్టాన్ని కేంద్రం ఆమోదించలేదని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జి. సంజీవయ్య లోక్‌సభలో చేసిన ప్రకటనపై శ్రీ సంజీవరెడ్డి వ్యాఖ్యానిస్తూ రాష్ట్ర కార్మిక చట్టానికి కేంద్రం ఏలాంటి అభ్యంతరాలను తెలియచేయలేదని అన్నారు

రాజ్యాంగంలోని 254 (2) విధిందన ప్రకారం ఈ విషయంలో కేంద్ర అనుమతి తీసుకోవలసిన అవసరంలేదని అన్నారు.

అయినప్పటికీ ఈ విషయాన్ని కేంద్రానికి తెలియజేయటం జరిగిందని చెప్పారు. రాష్ట్ర శాసనసభ దీనిని ఆమోదించినవెంటనే, రాష్ట్రపతి ఆమోదానికై దాన్ని పంపడం జరుగుతుందని అన్నారు.

సిండికేట్ కోశాధికారి రాజీనామా

మద్రాసు, మే 14

తమిళనాడు సిండికేట్ కాంగ్రెస్ కోశాధికారి శ్రీ వోకాపరీఫ్ తన పదవికి రాజీనామా యిచ్చారు.

భారత్‌కు కోటి కాందిశీకులు

పాక్ నుండి వచ్చినట్లు లోక్ సభలో శ్రీ సంజీవయ్య వెల్లడి

న్యూఢిల్లీ, మే 15

పాకిస్తాన్ నుండి భారత్‌కు యింతవరకు 97 లక్షల మంది కాందిశీకులు వచ్చారనీ, వీరిలో ఎక్కువ పాకిస్తాన్ నుండి 47 లక్షల మందీ, తూర్పు పాకిస్తాన్ నుండి 41 లక్షల మందీ వచ్చారనీ, వీరుకాక కొత్తగా తూర్పు పాకిస్తాన్ నుండి 8 91,000 మంది కాందిశీకులు వచ్చారని కార్మికమంత్రి నేడు రాజ్యసభకో చెప్పారు.

ఎక్కువ పాకిస్తాన్ నుండి తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చిన పాత కాందిశీకులందరికీ కొత్తగా వచ్చిన కాందిశీకులలో 1,67,500 మందికి పునరావాసం కల్పించడం జరిగింది

బర్మా నుండి వచ్చిన 1 78 510 మంది కాందిశీకులలో 1 48 000 మందికి వ్యాపారదుకాణాలు, వ్యవసాయానికి భూములు లేకపోయిందడం ద్వారా పునరావాసం ఏర్పాటు చేయబడింది వీరుకాక మరో 14 022 మందికి ఉద్యోగాలు యివ్వబడ్డాయి కాందిశీకులకు పునరావాసంకల్పించేందుకుభూములు యివ్వబడినదిగా వివిధ రాష్ట్రాలకు రాసినట్లు సంజీవయ్య చెప్పారు.

సింహళం నుండి, ఉభయ దేశాలమధ్య జరిగిన ఒప్పందం మేరకు, భారత్‌కు 13,380 మంది కాందిశీకులు యిప్పటికే వచ్చారు. సింహళం నుండి వచ్చిన వారిలో అత్యధిక సంఖ్యాకులు తోటల కార్మికులైనందున, మద్రాసు, కేరళ మైసూరులలో పునరావాసం కల్పించేందుకు తోటలు స్థాపించాలని ప్రతిపాదించడం జరిగింది. పాకిస్తాన్ నుండి భారత్‌కు వచ్చిన కాందిశీకులు అప్పులు విలువదు 500 కోట్లు వుండగా, భారత్ నుండి వెళ్ళిపోయిన ముస్లింల ఆస్తుల విలువదు. 100 కోట్లు వుండవని అన్నారు.

తూర్పు నదుల సమస్యపై సలహాలు పొందలేదు

కె. యల్. రావు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 14

భారతదేశం, అమెరికా లేక సోవియట్ సలహాపైతూర్పునదుల విషయమైపాకిస్తాన్‌తో చర్చలు జరుపుకుంటాయనే ఆరోపణను, నీటి పారుదల విద్యుచ్ఛక్తిశాఖామంత్రి శ్రీ కె. యల్. రావు నేడు రాజ్యసభకో తిరస్కరించారు.

ప్రతిపక్ష నాయకులు శ్రీ యస్. యన్. మిశ్రా ఈ ఆరోపణ విషయాన్ని ధృవీకరించమని శ్రీ రావును అడుగగా 'లేదు' మేము ఎట్టి సలహా కోరనూలేదు, ఏ దేశమూ సలహా యివ్వనూ లేదు" అనిఆయన సమాధానమిచ్చారు.

సోవియట్ - పాక్ వైజ్ఞానిక ఒప్పందం

న్యూఢిల్లీ, మే 13

పాకిస్తాన్-సోవియట్ యూనియన్‌లు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని, సాంకేతిక నైపుణ్యం మార్పిడి ఒప్పందంపై వచ్చేవారం కరాచీలో సంతకాలు జరుగుతాయి.

సోవియట్ శాస్త్రవేత్తల ప్రతినిధి వర్గం అణుశక్తిని శాంతియుత కార్యకలాపాలు అమలుపరిచే కమిటీ ఉపాధ్యక్షుడు యస్. యం. సి. పిరిన్ నాయకత్వం క్రింద, ఎక్కువ పాకిస్తాన్‌లోని శాస్త్రీయ సంస్థలను సందర్శిస్తున్నట్లు నేడు రేడియో పాకిస్తాన్ తెలియ జేసింది.

ఉభయ దేశాల మధ్య విజ్ఞాన శాస్త్రవేత్తలను పరస్పరం మార్పిడిచేసుకోవాలని కూడా అంగీకరించారు.

పార్లమెంటువద్ద మరో 5 గురు సాధువుల అరెస్టు

న్యూఢిల్లీ, మే 14

గోవధ నిషేధానికై డిమాండ్ చేస్తూ పార్లమెంటు వద్ద నిషేధాజ్ఞలు ఉల్లంఘించి ప్రదర్శనచేసిన మరో 5 గురు సాధువులు నేడు అరెస్టయ్యారు.

భారత్-సోవియట్‌ల నౌకాయాన చర్చలు

న్యూఢిల్లీ, మే 14

నౌకా యానంపై భారత్ - సోవియట్ యూనియన్‌ల మధ్య నేడిక్కడ చర్చలు ప్రారంభమయ్యాయి.

ఏడుగురు సభ్యులుగల సోవియట్ బృందానికి సోవియట్ నౌకాయానశాఖ డిప్యూటీ మంత్రి ఎ. వి. బొజాన్‌వంకోవ్, భారత ప్రతినిధివర్గానికి నౌకాయాన శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఇక్బాల్‌సింగ్ నాయకత్వం వహించారు.

భవిష్యత్తులో నౌకా యానంలోని యితర రంగాలలోకూడా యిరుదేశాల మధ్య సహకారం పెంపొందగలదని భారత ప్రతినిధి వర్గ నాయకులు తెలియజేశారు.

రావల్పిండి, మే 13

మహారాష్ట్రలో జరుగుతున్న మతకలహాలకు నిరసన తెలుపుతూ పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయం ఇక్కడ భారత హైకమిషనర్‌కు ఒక లేఖ అందచేసినట్లు అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

24 పరగణాల జిల్లాలో 5 గురి అరెస్టు

కలకత్తా, మే 14

ప్రముఖ నక్సలైట్ అయిన శ్రీ సంకర ముఖర్జీతో సహా 24 పరగణాల జిల్లా హద్రాలో 5 గురిని నేడు అరెస్టు చేశారు.

హద్రాలో ఇటీవల జరిగిన హత్యల సందర్భంగా వీరిని అరెస్టు చేశారు.

ఈ సందర్భంగా జరిగిన దాడులలో పెద్ద సైజు మావో చిత్రపటం, మావో సాహిత్యం లభించాయని పోలీసులు చెప్పారు.

విద్యార్థి నాయకుని అరెస్టు

జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయానికి చెందిన ఒక నక్సలైట్ విద్యార్థి నాయకుని నేడు అరెస్టు చేశారు.

కానూసన్యాల్

అస్సాంలోని గోల్‌పారా జిల్లాలో కానూ సన్యాల్ సందర్శిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

పోలీసులు శ్రీ సన్యాల్‌ను అరెస్టు చేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే తన సహచరుల ద్వారా ఆయన తప్పించుకుంటున్నారు.

సింధికేటు చర్చలు

వెంకటసుబ్బయ్య వివరణ

హైదరాబాదు, మే 14

ఢిల్లీలో యీ నెల 22 23 తేదీలలో జరగనున్న సిండికేట్ కార్యవర్గ సమావేశం లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా, దేశంలోని రాజకీయ పరిస్థితులను సమీక్షించి, తమ పార్టీ విధానాలను, కార్యక్రమాలను తిరిగి నిర్వచించడం జరుగుతుందని సిండికేటు ప్రధాన కార్యదర్శి శ్రీ పి వెంకటసుబ్బయ్య నేడిక్కడ చెప్పారు.

జూన్ 27, 28 తేదీలలో సమావేశం కానున్న ఎ. ఐ. సి. సి లో ఆర్థిక విధానాలపైన, ప్రస్తుత పరిస్థితిపైన కూలంకషంగా చర్చించి తరిగిఅంచనా వేస్తుందనీ, తద్వారా తమ పార్టీ కార్యక్రమాల్ని దేశం ముందు వుంచుతామని అన్నారు.

1972 సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా, యీ కార్యక్రమాన్ని తయారు చేస్తున్నారా అని ప్రశ్నించగా, తానూ అలాగే భావిస్తున్నట్లు వెంకటసుబ్బయ్య చెప్పారు.

నంద్యాలలో ఎన్నికలు

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, మే 12

గుంటూరు జిల్లాలో స్థానిక సంస్థలనుంచి శాసనమండలికి యిద్దరు అభ్యర్థులను ఎన్నుకొనవలసివున్నది అధికారపక్షం కాంగ్రెసు (అధికార పార్టి), సిండికేట్, స్వతంత్రపార్టీ తమ అభ్యర్థులను నిల్పుయుద్ధంలోనున్నాయి, కాని ఏ పార్టీ కూడ 2 స్థానాలకు పోటీచేయుటకు సాహసించడంలేదు

జిల్లాలో సుమారు 14 వందలకు పైగా ఓట్లు వున్నాయి

అధికార పార్టి అభ్యర్థిగా ఒక స్థానానికి శ్రీ నూతి వెంకటేశ్వర్లును నిర్ణయించారని తెలుస్తున్నది

2 వ అభ్యర్థి విషయం 29 వ తేదీన తుది నిర్ణయం జేయనున్నట్లు ప్రముఖ కాంగ్రెసు నాయకులు తెలిపారు.

శ్రీయుతులు ఎతుంబాక శ్రీరాములు, బొడ్డా ఆదినారాయణగారలు అధికారకాంగ్రెసు టికెట్ కొరకు ప్రయత్నిస్తున్నారని అధికారకాంగ్రెసు టికెట్ ఇవ్వనిచో ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీచేయుటకు వారు ప్రయత్నిస్తున్నట్లు వినికిడిగా వున్నది.

సిండికేట్ తమ అభ్యర్థిగా నంబూరు సర్పంచ్ శ్రీ కొండా సుబ్బారెడ్డిని నిర్ణయించిన నున్నట్లు, రెండవ సీటులో స్వతంత్రపార్టీ అభ్యర్థిని బలపరచ నున్నట్లు అనుకుంటున్నారు.

స్వతంత్రపార్టీ తమ అభ్యర్థిగా శ్రీ పి. కిసయ్యను నిర్ణయించింది రెండవ స్థానానికి సిండికేట్ కాంగ్రెసు అభ్యర్థికి తమ ఓట్లు వేయనున్నట్లు తెలుస్తున్నది.

సింధికేటు చర్చలు

వెంకటసుబ్బయ్య వివరణ

హైదరాబాదు, మే 14

ఢిల్లీలో యీ నెల 22 23 తేదీలలో జరగనున్న సిండికేట్ కార్యవర్గ సమావేశం లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా, దేశంలోని రాజకీయ పరిస్థితులను సమీక్షించి, తమ పార్టీ విధానాలను, కార్యక్రమాలను తిరిగి నిర్వచించడం జరుగుతుందని సిండికేటు ప్రధాన కార్యదర్శి శ్రీ పి వెంకటసుబ్బయ్య నేడిక్కడ చెప్పారు.

జూన్ 27, 28 తేదీలలో సమావేశం కానున్న ఎ. ఐ. సి. సి లో ఆర్థిక విధానాలపైన, ప్రస్తుత పరిస్థితిపైన కూలంకషంగా చర్చించి తరిగిఅంచనా వేస్తుందనీ, తద్వారా తమ పార్టీ కార్యక్రమాల్ని దేశం ముందు వుంచుతామని అన్నారు.

1972 సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా, యీ కార్యక్రమాన్ని తయారు చేస్తున్నారా అని ప్రశ్నించగా, తానూ అలాగే భావిస్తున్నట్లు వెంకటసుబ్బయ్య చెప్పారు.

గుర్తుంచుకోండి. మంచి వస్తువులు చవక ఎప్పుడూ.

Edison

ఎలక్ట్రికల్ అప్లయిన్సెస్ తక్కువకాలం నమ్మకంగా పని చేయునవి

Edison

SOLAR ELECTRIC TRADING CO

సోల్ రిప్రజంటేటివ్‌లు ఆనంద్ ఏజెన్సీస్, బి. 1/29 ఎట్టాభిపురం, గుంటూరు-1

శ్రీ సీతారామ వ్యాయామ కళాశాల

పెదవేగి, గోపన్నపాలెం, ప గో. జిల్లా

అడ్మిషన్లు : 1970-'71 సెషన్

విజికల్ ఎడ్యుకేషన్ అండర్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (హయ్యర్ గ్రేడు) కోర్సులో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి రూ 3 25/- మనియార్డర్ ద్వారా ఈ దిగువ అడ్రసుకు పంపి ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారములను పొందవచ్చును. - పి యు సి లేక దానికి సమానమైన విద్యార్హత లగువారును, మరియు సెకండరీ గ్రేడు టీచర్సు సర్టిఫికెట్ గలవారు మాత్రమే పై కోర్సునకు అర్హులు

1970 జూన్ 25 వ తేదీలోగా దరఖాస్తులు రిజిష్టరుచేయించుకొనవలెను.

బి. పుల్లయ్యనాయుడు,
ప్రిన్సిపాల్.

ఏరోనాటికల్ ఇంజనీరింగ్ ఎ. యం. ఇ. కోర్సు

ఈ కాలేజీలో 2 సంవత్సరాల ఎ. యం. ఇ. కోర్సులో చేరుటకు విద్యార్థులనుండి అఖిలభారత ప్రాతిపదికను దరఖాస్తులు కోరబడుచున్నవి ఈ ట్రైనింగ్ కాలము ఎ యం. ఇ లైసెన్స్ A. B. C. D & X. కాటగిరీలలో డైరెక్టర్ జనరల్ సివిల్ యావియేషన్, భారతప్రభుత్వంవారిచే గుర్తింపబడినది. ప్రాస్పెక్టస్, సావనీర్, దరఖాస్తు ఫారములు మొ॥ వాటికొరకు రు. 2 50 మనియార్డరుద్వారా

అసన్‌సోల శవాల బోగట్టా

ఇద్దరు యస్. యస్. పి. కార్యకర్తల గుర్తింపు

కలకత్తా, మే 14

గత మాసం అసన్‌సోల్ వద్ద శ్రీ పూర్ కారీ ప్రాంతంలో ఒక గోతి నుండి బయట పడిన 4 దేహాలను పరీక్షించారు. వాటి బుల్లెట్లతోగాని లేక మరోవిధంగా గాని దంప బడి ఉంటారని హోంశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

ఈ మృత దేహాలలో రెండు గుర్తింప బడ్డాయనీ, వారిద్దరు యస్.యస్.పి మద్దతు దార్లనీ ఆయన పత్రికలవారికి చెప్పారు. మిగతా రెండుదేహాలు గుర్తింపబడకపోయినా వారు కూడా యస్.యస్.పి కి చెందిన వారే నని నమ్మబడుతోంది.

గతమాసంలో మార్క్సిస్టులు ఇక్కడి అసన్‌సోల్ ప్రాంతంలో యస్. యస్. పి. వారిని ప్రదేశ గోతిలో పాతిన విషయం పాఠకులకు విదితమే.

రు. 45.15 లక్షల దొంగ బంగారం స్వాధీనం

బొంబాయి, మే 14

నిన్న ఉదయం ఉత్తర బొంబాయి అవినీతి నిరోధక బ్యూరో వారు 45.15 లక్షల విలువ చేసే దొంగ బంగారాన్ని, ఒక కారును వెంటాడి స్వాధీనం చేసుకున్నారు. అయితే కారు డ్రైవరు ఆ మాటే తెలియ లేదు.

ఈ దొంగ బంగారాన్ని ఒక బోటునుండి ఈకారుద్వారా నగరంలోకి చేరవేయుచు న్నారని ముందే అందిన సమాచారంవల్ల ఎసిబి అధికార్లు దీనిపై ఒక కన్నువేశారు నిన్న ఉదయం వారి కారును తీవ్రంగా వెంటాడారు.

కారును జూహూవద్ద పట్టుకున్నారు. అయితే ఆ కారులోని డ్రైవరు ఇన్నోవన్ కీతో సహా ఆ ప్రాంతంలోని భవనంలోకి మాయమయ్యాడు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా

విశాఖపట్నం

నూర్యాబాగ్‌లోని జగదాంబథియేటర్ బిల్డింగ్‌లో

మా

సూర్యాబాగ్ బ్రాంచి

నేడే ప్రారంభం!

(16-5-1970)

కాకినాడ మరియు రామకృష్ణపురం (హైదరాబాద్ జిల్లా) లలో మా నూతన బ్రాంచీలు త్వరలో ప్రారంభం కానున్నవి.

టి. డి. కన్సారా, కస్టోడియన్

ఇండోచైనాలో అమెరికా జోక్యం

వార్సా రాజ్యాల ఖండన

వార్సా, మే 15

ఇండోచైనాలో యుద్ధ ప్రజ్వలనను ఖండిస్తూ వియత్నాం, లావోస్, కాంబోడియా దేశాలను మరింత మద్దతు ఎకటిస్తూ సోవియట్ యూనియన్, ఎడు తూర్పు ఐరోపాదేశాలు నేడొక సంయుక్త ప్రకటన చేశాయి.

పోలిష్ వార్తా పత్రికలో యీ సంయుక్త ప్రకటన ప్రచురింపబడింది.

సోవియట్ యూనియన్ పోలేండ్, చెకోస్లొవాకియా, తూర్పు జర్మనీ, హంగరీ మంగోలియా, పోలెండ్, రుమేనియాలు యీ సంయుక్త ప్రకటనపై సంతకాలు చేశాయి.

ఆర్థిక విషయాలపై సంభాషణలు జరుపుటకు యీ దేశాల అధినేతలు వార్సాలో గురువారంనాడు సమావేశమయ్యారు.

ఇండోచైనాలో అమెరికా జోక్యం వలన ఏర్పడిన పరిణామాల బాధ్యతనంతా అమెరికాయే స్వీకరించవలసి వుంటుందని, ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

"ఇండోచైనాలో అమెరికా జోక్యాన్ని సోషలిస్టు రాజ్యాలు ఖండిస్తున్నాయి. వియత్నాం, కాంబోడియా, లావోస్‌లకు పరిపూర్ణ మద్దతునిస్తున్నాయి." అని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

అమెరికా సామ్రాజ్యవాద దోరణిని ప్రపంచ రాజ్యాలు ఇపుడు చూస్తున్నాయి. అగ్నేయాసియాలో కాంబోడియాను తమవలన విధానానికి అనుగుణంగా స్థావరంగా మార్చుకోవాలని అమెరికా భావిస్తున్నది". అని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

సంతాన నిరోధక ఆపరేషన్ల సంఖ్య పెరుగుదల

హైదరాబాద్, మే 14

గత సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో 2,10 000 సంతాన నిరోధక ఆపరేషన్లు జరిగాయి ఇందులో 75 వేల ట్యూబెక్టమీలు కూడా ఉన్నాయి

ఈ సంఖ్య 1968 - 69 సంవత్సరంలో కంటే 2.5 శాతం పెరుగుదల సూచించిందని అధికార పత్రికా ప్రకటన తెలిపింది.

సోవియట్ నుండి డచ్ దౌత్య అధికారి బహిష్కరణ

మాస్కో, మే 14

డచ్ దౌత్యకార్యాలయ అధికారి ఎం. పి. వానేర్‌యోయనీట్ ఆరాంధనీయ వ్యక్తియని. సోవియట్ నుండి వెంటనే వెళ్ళిపోవలసిందని సోవియట్ యూనియన్ నేడు ఉత్తర్వు లిచ్చింది.

టాస్ యీరోజు రాత్రి యీ విషయాన్ని ప్రకటించింది.

తమిళనాడు ఎరువుల పరిశ్రమ

మద్రాసు, మే 14

తమిళనాడులో మలానీవద్దనున్న ప్రభుత్వ రంగ ఎరువుల పరిశ్రమ వచ్చే సంవత్సరం జూన్‌లో ఉత్పత్తి ప్రారంభించనున్నది. దీనికి రు. 65 కోట్లు ఖర్చవుతుంది.

ఇప్పటికే 70 శాతం నిర్మాణం పూర్తయిందని పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ వివరం తెలిపారు. ఇది సంవత్సరానికి 600 వేల టన్నుల అమోనియా, యూరియా, మిశ్రమ ఎరువులను ఉత్పత్తి చేస్తుంది దీని మొత్తం విలువ రు. 60 కోట్లు ఉంటుంది

ఈ ఉత్పత్తిలో 50 శాతం తమిళనాడు భూములకు ఉపయోగించబడుతుంది

రు. 3.02 కోట్ల ఎగుమతులు

కొచ్చిన్, మే 14

1970 జనవరి మాసంలో రు. 3 02కోట్ల విలువ గల 3 028 టన్నుల సముద్రఆహారం ఎగుమతి చేయబడిందని సముద్ర ఆహార ఎగుమతి అసోసియేషన్ తెలిపింది

మనదేశం నుండి ఈ నెలలో ఎక్కువ కొన్న దేశం ఫ్రాన్స్. ఇది 1440 కిలోల రొయ్యకోశలు దిగుమతి చేసుకుంది. సోవియట్ యూనియన్ మన జీడిపప్పు ఎగుమతిలో 46 శాతం కొన్నది తరువాత అమెరికా 21,800 టన్నులు కొని రెండవస్థానం ఆక్రమించింది. బ్రిటన్, తూర్పుజర్మనీ ఆస్ట్రేలియా కెనడా లకు కూడా ఈ ఎగుమతులు వెళ్ళాయి.

ఈ సంవత్సరం మన దేశం తూర్పు ఆఫ్రికానుండి రు. 7 8 కోట్ల విలువగల 1,65 000 టన్నుల జీడిగింజలు దిగుమతి చేసుకుంది

బీహారు శాసనసభలో గందరగోళం

పాట్నా, మే 14

మంత్రులపై ప్రతిపక్ష సభ్యులు కొన్ని ఆరోపణలు చేయటంతో బీహారు శాసన సభలో నేడు తీవ్రమైన గందరగోళం ఏర్పడింది.

కొందరు మంత్రులు, ముఖ్య మంత్రి కొన్ని విషయాలలో అవినీతి కరంగా ప్రవర్తించారని సిండికేట్, స్వతంత్రపార్టీ జనసంఘ్ సభ్యులు కొన్ని ఆరోపణలు చేశారు.

ముఖ్యమంత్రి యీ ఆరోపణలను తిరస్కరించాడు

బడ్జెట్‌పై చర్చ జరుగుతుండగా యీ గందరగోళం జరిగింది.

శ్రీ షణ్ముగం సోవియట్ పర్యటన

మద్రాసు, మే 15

భారత-సోవియట్ సాంస్కృతిక ఒప్పందంక్రింద సోవియట్ యూనియన్ పర్యటించేందుకు విశ్వవిద్యాలయ గ్రాంట్సుకమిషన్ మద్రాసు విశ్వవిద్యాలయ మనస్తత్వశాస్త్రాధిపతి ప్రొఫెసర్ టి.ఇ. షణ్ముగంను పంపేందుకు నిర్ణయించింది.

ఆయన తన 3 వారాల పర్యటనలో, మాస్కో, టిబిసి విశ్వవిద్యాలయాలలో 'వ్యక్తిత్వం'పై ఉపన్యాసాలిస్తారు ఆయన ఇంకా శిక్షణ సంరక్షకశాలలను, దర్శిస్తారు.

దిగుమతుల తగ్గింపు

బెంగుళూరు, మే 14

దేశ ఆర్థిక ప్రగతికొరకు దిగుమతులను తగ్గించి, ఎగుమతులను పెంచవలసిందని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

ప్రైవేటురంగంలో రు.10లక్షల వ్యయంతో ఏర్పాటైన ప్లాంటుకు ప్రారంభోత్సవంచేస్తూ ఆయన విజ్ఞప్తి చేశారు.

సాంకేతిక పరిజ్ఞానం కొరకు, యంత్రాల కొరకు ఇతర దేశాలపై ఆధారపడగూడదని ఆయన అన్నారు.

వచ్చే దశాబ్దం లోగా మనకవసరమైన అన్ని ఉత్పత్తులు దేశంలోనే లభించగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు,

ఉర్దూ భాషా అభివృద్ధి

న్యూఢిల్లీ, మే 14

ఉర్దూ భాషను అభివృద్ధిచేయుటకు సత్వర చర్యలను తీసుకోవాలని దాదాపు 50 మంది పార్లమెంటు సభ్యులు నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ ఆనంద నారాయణ్ ముల్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో యీ విజ్ఞప్తి చేశారు

సెక్యులర్ ప్రజాస్వామ్యాన్ని పాటిస్తు వాతావరణాన్నుండి రక్షించుటకు భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడవలసిన అవశ్యకత వుందని శ్రీ ముల్లా అన్నారు

దేశంలో మైనారిటీల హక్కులు పరిపూర్తిగా రక్షింపబడుటలేదని, ఉర్దూ భాషకు జరిగే పరిస్థితి సంభవించిందన్నారు.

అమెరికాకు నూనె సరఫరా నిలిపివేత

సిరియా హెచ్చరిక

బ్యూనస్, మే 14

ఇజ్రాయిల్‌కు గనుక ఆయుధాలు పెట్టకపోతే, అరబ్ దేశాలు నూనె సరఫరాను నిలిపివేయగలవని సిరియా నేడు అమెరికాను హెచ్చరించింది.

భద్రతా మండలిలో సిరియా యీ హెచ్చరికను చేసింది.

మధ్య ప్రాచ్య ప్రాంతంలో శాంతిని నెలకొల్పుటకు ఇజ్రాయిల్, అరబ్ రిపబ్లిక్ పాలస్తీనా అరబ్‌లతో కలిసి కృషి చేయవలసిందని సోవియట్ యూనియన్‌కు అమెరికా విజ్ఞప్తి చేసింది. అమెరికా విజ్ఞప్తి చేసిన అనంతరమే సిరియా యీ హెచ్చరికను చేసింది,

మధ్యప్రాచ్య పరిస్థితిగూర్చి భద్రతా మండలి చర్చలు జరుపుతున్నది

ఇజ్రాయిల్-లెబనీస్ సరిహద్దు ప్రాంతంలో ఐక్యరాజ్యసమితి పరిశీలకులను ఎక్కువగా నియమించాలని అమెరికా ఒక ప్రతిపాదన చేసింది

అమెరికా ప్రతినిధి ఛార్లెస్ యోస్ట్ 'అరబ్ పాలస్తీనా' అనే పదాన్ని వాడాడు. అరబ్ పాలస్తీనా అనే పదాన్ని అమెరికా బహిరంగంగా వాడటం యిదే ప్రథమం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషన్

టైప్ రైటింగ్ పరీక్షలు జూలై 1970

1970 జనవరి / ఏ ప్రవరి నెలలో జరిగిన టైప్ రైటింగ్ పరీక్షలో (రోయడు మరియు హయ్యర్) తప్పిన అభ్యర్థులు 1970 జూలై పరీక్షలకు వారి దరఖాస్తులు పెట్టుకొనుటకు గడువును 20-5-1970 వరకు పొడిగించబడినది.

శెక్రటరీ

స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్

హైదరాబాద్.

SOVIET LITERATURE

No. 5 (May, 1970)

Literary monthly published from Moscow is devoted to the twentyfifth anniversary of the Victory Day Twentyfive years have passed since the day when the last shots of the Second World War rang out but mankind has not and will not forget its heroes, its trials and its effects upon the destinies of the people

This issue carries the short novel THE VORYA RIVER by Sergei Baruzdin, an author long familiar to the readers Last year Boris Polevoy, an eminent Soviet writer, published his NUREMBERG DIARIES - the notes he made during the Nuremberg Trial. A large excerpt from these DIARIES is beaing published in this issue with illustration by the artist Nikolai Zhukov, who had also been present at the Nuremberg Trial. Among other meterials are, excertps from the memoirs of Marshal Zhukov, interview given by writers, partieipantes in the war - Olga Berggolts and Yuri Bondarev whose new novel THE HOT SNOW will be presented in one of the magazines' latter issues, a poem by Mikhail Dudin about the hero-city Leningrad and a review of Soviet films about war.

1	Year	Rs. 7-00
2	do	Rs. 11-00
3	do	Rs. 14-00
Single Copy		Re. 1-00

★

Book Your Copy Now

Subscribe With Authorised Agents :

VISALAANDHRA PUBLISHING HOUSE,

Eluru Road Centre, VIJAYAWADA-2.

VISALAANDHRA BOOK HOUSE,

Sultan Bazar, HYDERABAD.

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : వేమూలపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్. విజయవాడ-4